Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 130 పేజీలు 8 వెల : 5 గురువారం 06 నవంబర్ 2025







## వేయిస్తంభాల గుడిలో కార్తీక పౌర్ణమి వేడుకలు

లక్షదీపోత్సవం నిర్వహించిన అర్చకులు

వేలాదిగా తరలివచ్చిన భక్తులు



## మరికొంత తగ్గిన బంగారం వెండి



## కర్నాటక రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

# తిరుమలలో వసతి పెంచలేం

**తిరుపతిలో 25 వేల మందికి వసతి కల్పించేలా భవనాలు**

**కొండపైకి బస్సుల్లో తీసుకెళ్లి దర్శనం చేయిస్తాం**

**లడ్డూ ప్రసాద నాణ్యత పెంచాం**

**తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు**



హైదరాబాద్: తిరుమలలో దర్శనాలు సహా వాణిజ్య దుకాణాల విషయంలో వైకాపా ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని.. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుమల పవిత్రతను కాపాడటంతో పాటు సామాన్య భక్తులకు సత్వర దర్శనం, లడ్డూల నాణ్యత పెంచడం లాంటి అనేక చర్యలు తీసుకున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. తితిదే పాలకమండలి బాధ్యతలు చేపట్టి బుధవారంతో సంవత్సరం పూర్తయిన సందర్భంగా బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, నన్నూరి నర్సిరెడ్డి, మహేందర్‌రెడ్డి, అనుగోలు రంగశ్రీతో కలిసి హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడారు. 'తిరుమల కాంక్రీట్ జంగిల్‌లా మారకుండా చూడాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం తిరుమలలో ఉన్న 68 శాతం పచ్చదనాన్ని 80 శాతానికి పెంచుతాం. వసతి కోసం అదనంగా భవనాలను కట్టడం కుదరదు. అందుకే కింద (తిరుపతిలో)50 ఎకరాల భూమి చూశాం. 25వేల మంది వసతికి సరిపడా అన్ని సదుపాయాలతో పెద్ద కాంప్లెక్స్‌లను కట్టే ప్రతిపాదన ఉంది. అక్కడి నుంచే భక్తులను బస్సుల్లో తిరుమలకు తీసుకెళ్లి దర్శనం చేయించి తిరిగి కిందికి తీసుకువచ్చే ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం' అని తితిదే ఛైర్మన్ వివరించారు.

**ఏఐ టెక్నాలజీతో సత్వర దర్శనం**

'మొదటి సమావేశంలోనే అన్యమతస్తులను తొలగించాలని నిర్ణయం తీసుకున్నాం. ఏఐ టెక్నాలజీతో రెండు గంటల్లోనే సాధారణ భక్తులకు దర్శనం చేయిస్తాం. లడ్డూ, అన్నప్రసాదంలో నాణ్యత పెంచాం. వైకాపా హయాంలో తిరుమలలో అక్రమంగా 1,500 వాణిజ్య దుకాణాల్ని కేటాయించారు. తిరుమల పవిత్రతపై ప్రభావం పడుతుండటంతో వాటిని తొలగించాలని రెవెన్యూశాఖకు చెప్పాం. గత ప్రభుత్వ హయాంలో తిరుపతిలో ముంతాజ్ హోటల్‌కు కేటాయించిన 20 ఎకరాల భూముల లీజును రద్దుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం.'రేణిగుంట ఎయిర్‌పోర్టు పేరును శ్రీ వేంకటేశ్వర ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా మార్చే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. అని బీఆర్ నాయుడు వివరించారు. బోర్డు సభ్యుల దర్శన కోటాను గణనీయంగా తగ్గించుకుని, సామాన్యులకు పెద్దపీట వేసేందుకు తితిదే చరిత్రలో ఏ బోర్డూ చేయనన్ని మంచి నిర్ణయాలు తీసుకున్నట్లు సభ్యులు పనబాక లక్ష్మి, నర్సిరెడ్డి, మహేందర్‌రెడ్డి తెలిపారు.

# ఉద్యోగాలివ్వని నాలుగేళ్ల ఇంజినీరింగ్ చదువు



**అమీర్‌పేటలో 4 నెలల కోర్సుతో కొలువులొస్తున్నాయి**

**ఉన్నతవిద్యపై సమీక్షలో మంత్రి లోకేశ్**

**పాఠ్యప్రణాళికను పూర్తిగా ప్రక్షాళించాలని వ్యాఖ్య**

**వర్సిటీలు, ట్రిపుల్‌ఐటీల్లో నూరు శాతం ప్రాంగణ నియామకాలు ఉండాలని సూచన**

అమరావతి: నాలుగేళ్లపాటు ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు దొరకడం లేదు, అదే హైదరాబాద్ అమీర్‌పేటలో నాలుగు నెలలు కోచింగ్ తీసుకుంటే ఉద్యోగాలు సాధిస్తున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతవిద్య పాఠ్యప్రణాళికను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఐటీఐలు, విశ్వవిద్యాలయాలను నవంబరులోగా పరిశ్రమలతో అనుసంధానం చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రైవేటు కళాశాలలను సైతం నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించి, ప్రాంగణ నియామకాలకు భరోసా కల్పించాలని ఆదేశించారు. ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో బుధవారం ఉండవల్లి నివాసంలో నిర్వహించిన సమీక్షలో లోకేశ్ మాట్లాడారు.విద్యార్థులకు ముఖ ఆధారిత గుర్తింపు హాజరుకళాశాలల్లో విద్యార్థులకు ముఖ ఆధారిత గుర్తింపు హాజరు నమోదుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో విద్యార్థులకు వందశాతం ప్రాంగణ నియామకాలు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 'ప్రభుత్వ విశ్వవిద్యాలయాల పరిపాలనకు ఏకీకృత చట్టం రూపొందించాలి.


# అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

## తుఫాన్ నష్టం, పనుల పురోగతిపై పవన్ సమీక్ష

అమరావతి:ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిధులు పొందడంలో, వాటిని వినియోగించే ప్రక్రియలో సీఎం చంద్రబాబు తగిన సూచనలు అందిస్తున్నారు.

ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది.





# జిల్లాల పునర్ వ్యవస్థీకరణ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం బుధవారం సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడారు. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది.



# బాలకృష్ణ స్పీచ్ విన్నాక అసెంబ్లీకి వెళ్లడం అవసరమా?

**దానిబదులు ప్రజల్లోకి వెళ్లడమే మేలు**

**వైకాపా అదే చేస్తోందన్న బొత్స**

విజయనగరం:అసెంబ్లీ జరుగుతున్న విధానం, బాలకృష్ణ స్పీచ్ చూసిన తర్వాత ఎవరైనా సభకు వెళ్తారా? అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు .. అసెంబ్లీ వేదికగా నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యల తర్వాత ఎటువంటి చర్యలు తీసుకున్నారో ఇప్పటికీ చెప్పలేదన్నారు.. అటువంటి సభకు వెళ్లి మాట్లాడటం కంటే.. ప్రతిపక్షంగా జనం దగ్గరకు వెళ్లి చెప్పడమే కరెక్ట్.. మేం అదే చేస్తున్నాం అన్నారు.. ఇక, సభకు రాని ఎమ్మెల్యేల మీద చర్యలు తీసుకుంటామని చెబుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. ఎందుకు ఆ పని చేయడం లేదు..? అని ప్రశ్నించారు. డేటా సెంటర్ల విషయంలో మా విధానం మొదటి నుంచి క్లియర్ అన్నారు ఎమ్మెల్సీ బొత్స.. రామ్మోహన్ నాయుడుకి భోగాపురం ఎయిర్ పోర్టు అంశం కోతికి కొబ్బరికాయ దొరికినట్టు దొరికింది.. రోజూ ఎయిర్ పోర్టుకు వెళ్లి పరిశీలించి వస్తున్నట్టు ఫోటోలు వస్తున్నాయి.. అదే మైన ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మిస్తుందా అని ప్రశ్నించారు.. ఎయిర్ పోర్ట్ విజిట్ లు తగ్గించి అప్రోచ్ రోడ్లు, 6 లైన్స్ రోడ్స్ నిర్మాణం పూర్తి చేయడంపై దృష్టి సారించండి అని సలహా ఇచ్చారు.. విశాఖ పెట్టుబడిదారుల సదస్సుకు వచ్చే వాళ్లకు రుషికొండలో హోస్ట్ చేయమని నా సూచన? రుషికొండలో బిల్డింగ్ పెచ్చులు ఊడిపోవడం అంశం సీజ్ ది షిప్ లాంటిదే అంటూ ఎద్దేవా చేశారు బొత్స సత్యనారాయణ.. మరోవైపు, మొంథా తుఫాన్ వల్ల జరిగిన పంట నష్టంపై స్పందించిన ఎమ్మెల్సీ బొత్స.. ఇన్సూరెన్స్ లను ప్రభుత్వం చెల్లించి ఉంటే రైతుకు నూటికి నూరు శాతం నష్టం భర్తీ అయ్యేది.. ఈ క్రాప్ విధానం రద్దు చేసి రైతులనే ఇన్సూరెన్స్ కట్టుకో మని వదిలేయడంతో ఎక్కువ మంది నష్టపోతున్నారు అని తెలిపారు.. వైసీపీ హయాంలో రైతుల తరపున ప్రతీ పైసా ఇన్సూరెన్స్ మేం చెల్లించాం.. వైసీపీ హయాంలో 7 వేల కోట్లు మద్దతు ధర రూపంలో చెల్లించాం.. ఈ ప్రభుత్వంలో ఆ విధానం ఎక్కడైనా అమలైందా..? అని ప్రశ్నించారు బొత్స.. ఇక, అక్రమ మద్యం కేసులో జోగి రమేష్ పై నన్ను అడిగితే సంబంధం లేదనే చెబుతాను.. ఒక వర్గం మీడియా కట్టు కథనాలుగానే భావిస్తున్నాను.

# కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు



**ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఏం చేస్తుందో చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ఏం చెప్పారో..ఏం జరిగిందో ప్రజలకు తెలిసిపోయిందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్తితి లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు, భారత రాష్ట్ర సమితికి మధ్య ఎలాంటి అవగాహనా ఒప్పందం జరగలేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని.. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మధ్యనే అవగాహన కుదిరిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంతో పాటు జూబ్లీహిల్స్‌లోనూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు.



# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరింతగా అభివృద్ధి



పేరుతో భాజపా ఓట్లు అడుగుతోందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు బాధో చెప్పాలన్నారు. కిషన్‌రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదు. నిన్న నేను మాట్లాడిన మాటలను వక్రీకరించారు. మొదటి నుంచి నేను సెక్యులర్ భావాలు ఉన్న వ్యక్తిని. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు అనేక అవకాశాలు కల్పించింది. కొడంగల్‌లో నేను 3 సార్లు గెలవడానికి మైనార్టీల సహకారం ఉంది. 20 నెలల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఇబ్బందులు లేకుండా చూశాం. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఎలా ఇచ్చారని కిషన్‌రెడ్డి అడుగుతున్నారు. ఎందుకు ఇవ్వొద్దో.. కిషన్‌రెడ్డి చెప్పాలన్నారు.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డికి ఏం ఇబ్బంది. ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ ఒక్కటేనన్నారు. ముస్లింలను భారత రాష్ట్ర సమితి మోసం చేస్తోంది. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటుగా ఉంది. కేసీఆర్ పదేళ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారా అని సీఎం ప్రశ్నించారు. కాళేశ్వరం కేసులో సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ అభివృద్ధిపై చర్చలకు రావాలని సవాల్ విసిరారని.. ఆయనకు సవాల్ విసరడం పారిపోవడం అలవాటేనని సెటైర్లు గుప్పించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తాను సవాల్ విసిరితే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదో ఢిల్లీలో తేల్చుకోవాలని ఛాలెంజ్ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కిషన్‌రెడ్డి చెప్పాలని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో అసలు బీజేపీనే లేదని దెప్పిపొడిచారు. ఇక్కడ బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని పేర్కొన్నారు. ముస్లింలను బీఆర్ఎస్ మోసం చేస్తోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సెంటిమెంట్ పనికి రాదని విమర్శించారు. ఒకవేళ సెంటిమెంట్ అయితే పీజేఆర్‌పై పోటీ పెట్టింది బీఆర్ఎస్ కాదా..? అని అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ జూబ్లీహిల్స్‌కి ఏం ఇచ్చిందని నిలదీశారు. కాంగ్రెస్ అంటే ముస్లిం.. ముస్లిం అంటే కాంగ్రెస్ అని అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఉద్ఘాటించారు.

# పత్తి కొనుగోళ్లలో సిసిఐ నిబంధనలు

## బిజెపి ఎంపి నగేశ్ ఇంటిని ముట్టడించిన బిఆర్ఎస్



ఆదిలాబాద్: పత్తి కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ వైఖరిని నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన బీజేపీ ఎంపీ నగేష్ ఇంటి ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎంపీ నగేశ్ ఇంటి ముందు బైఠాయించారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అక్కడి నుంచి తొలగించే ప్రయత్నం చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఆందోళనకు దిగిన మాజీ మంత్రి తోపాటు బీఆర్ఎస్ నాయకులు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. సీసీఐ తేమ పేరిట పత్తి కొనుగోళ్లను నిరాకరిస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. తేమతో సంబంధం లేకుండా సీసీఐ పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్షాలకు కారణంగా రైతులు పత్తి పంటను నష్టపోగా సీసీఐ పరిమితులు విధించడం సరికాదని అన్నారు. ఎకరాకు 7 క్వింటాళ్ల కాకుండా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న పత్తికి సుంకం తగ్గించి కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండించారు.ల్గ÷తుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు.

## మహిళా క్రికెట్ జట్టుకు మోడీ ఆతిథ్యం



న్యూఢిల్లీ: మహిళల వన్డే ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టును ప్రధాని మోడీ అభినందించారు. మీరు భారత పతాకను ఎగరేసారని ప్రశంసలు కురిపించారు. అసమాన ప్రతిభను పరదర్శించారని ప్రశంసించారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీని మహిళా క్రికెట్ జట్టు కలిసింది. దిల్లీలోని ప్రధాని నివాసంలో టీమ్‌ఇండియాకు మోదీ ఆతిథ్యం ఇచ్చారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో జట్టు సభ్యులు సాయంత్రం ప్రధాని నివాసానికి చేరుకున్నారు. వరల్డ్ కప్ విశేషాలను టీమ్ ఇండియా క్రీడాకారిణులు మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ ఛాంపియన్లకు ప్రధాని అభినందనలు తెలిపారు. వరుసగా మూడు ఓటములు, సోషల్ మీడియాలో ఎదురైన ట్రోలింగ్‌ను సైతం ఎదుర్కొని గొప్ప విజేతగా నిలిచారంటూ ప్రశంసించారు. 2017 వరల్డ్ కప్ ్గ÷నైల్‌లో భారత్ చివరి వరకు పోరాడినా విజయం సాధించకలేక రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అప్పుడు మిథాలీ రాజ్ నేతృత్వంలోని జట్టు నరేంద్ర మోదీని కలిసింది. తాజాగా ఆ విషయాన్ని ప్రధాని గుర్తు చేసుకున్నారు. అనంతరం

భారత ప్లేయర్లు ప్రధానికి వరల్డ్ కప్ ట్రోఫీతోపాటు 'నమో 1' జెర్సీని అందజేశారు. ఈ సందర్భంగా వారితో ప్రధాని గ్రూప్ ఫోటో దిగారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్



పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమరం కీలక ఘట్టానికి చేరుకుంది. నేటి తొలివడత పోలింగ్‌కు ఇసి పక్కాగా ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో కేటాయించిన పోలింగ్ కేంద్రాకు ప్రత్యేక వాహనాల్లో చేరుకున్నారు. రెండు విడతల పోలింగ్‌లో భాగంగా తొలి విడత పోలింగ్ 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో గురువారం జరుగనుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలతో ముగుస్తుంది. కొన్ని నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో మాత్రం ముందస్తు జాగ్రత్తగా సాయంత్రం 5 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. తొలి విడత పోలింగ్ జరుగనున్న నియోజకవర్గాల్లో అందరి దృష్టి ప్రధానంగా వైశాలి జిల్లాలోని రఘోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంపై ఉంది. ఇక్కడి నుంచి ఆర్జేడీ నుంచి 'మహాగఠ్‌బంధన్' ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ పోటీ చేస్తున్నారు. రెండు సార్లు వరుసగా రఘోపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన హ్యాట్రిక్ విజయం కోసం బరిలో ఉన్నారు. గతంలో ఆ నియోజకర్గానికి తేజస్వి తండ్రి లాలూప్రసాద్ యాదవ్ రెండుసార్లు, తల్లి రబ్రీదేవి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఇద్దరూ రఘోపూర్ నుంచి గెలిచే ముఖ్యమంత్రులు అయ్యారు. మహూవా నియోజకవర్గం కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ కొత్తగా ఏర్పాటు చేసిన 'జన్‌శక్తి జనతా దళ్' నుంచి పోటీ చేస్తున్నారు. ఈ ఏడాది మొదట్లో ఆర్జేడీ నుంచి తేజ్ ప్రతాప్ బహిష్కరణకు గురయ్యారు. ఇటీవల జన్‌సురాజ్ కార్యకర్త దులార్ చంద్ యాదవ్ హత్యకు గురైన మొకామా నియోజకవర్గంలోనూ ఓటర్లు ఎవరికి పట్టం కడతారనే ఆసక్తి నెలకొంది. ఈ హత్య కేసులో అరెస్టయిన అనంత్ సింగ్ మొకామా నుంచి జేడీయూ టిక్కెట్‌పై పోటీలో ఉన్నారు. ఆయన తరఫున కేంద్ర మంత్రి లలన్ సింగ్ ప్రచారం చేశారు. కాగా, గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తారాపూర్ నియోజకవర్గంపైనా ఆసక్తి నెలకొంది. ఇక్కడి నుంచి ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి పోటీలో ఉన్నారు. గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తొలి విడత ఎన్నికల్లో 1,314 మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. 3.75 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 50,000కు పైగా పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మహిళల కోసం 1,000కు పైగా ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేసింది. ఓటర్ ఐడీ కార్డు లేకపోతే ఆధార్, పాన్, పెన్షన్ కార్డు, డ్రైవర్ లైసెన్స్ వంటి 11 పత్రాలు ఉపయోగించుకునే అవకాశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. భద్రత కోసం పోలీసులు, కేంద్ర బలగాలతో కలిపి 50,000 వేల మందిని మోహరించింది. డ్రోన్లు, సీసీటీవీల పర్యవేక్షణలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల పోరు ప్రధానంగా ఎన్డీయే, ఇండియా కూటమి మధ్యనే ఉంటుందనే అంచనా ఉండగా, ప్రశాంత్ కిషోర్ జన్‌సురాజ్ పార్టీ కూడా అన్ని స్థానాల్లోనూ పోటీకి దిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 8 సభల్లో పాల్గొనగా, రాహుల్ 14 సభల్లో, నితీష్ 41 సభల్లో, తేజస్వి అత్యధికంగా 96 సభల్లో పాల్గొన్నారు.

# పోక్సో కోర్టు సంచలన తీర్పు



తిరువనంతపురం:కేరళలోని మంజేరిలోని ప్రత్యేక లైంగిక నేరాల నుంచి బాలల పరిరక్షణ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. మైనర్ బాలికపై పదేపదే లైంగిక దాడికి పాల్పడినందుకు ఒక జంటకు చెరో 180 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 2019 నుంచి 2021 మధ్యకాలంలో నిందితులైన మహిళ, ఆమె భర్త కలిసి దారుణానికి పాల్పడ్డారు. మొదటగా బాధితురాలి తల్లి తన భర్తను విడిచిపెట్టిన తర్వాత ఈ దారుణమైన కేసు వెలుగులోకి వచ్చింది. తిరువనంతపురంలో ఉన్నప్పుడు నిందితురాలు ఆమె భర్తతో పరిచయం పెంచుకుని ఆ తర్వాత తన చిన్న కుమార్తెతో సహా అతనితో పారిపోయింది.

ఆ తర్వాత డిసెంబర్ 2019 –అక్టోబర్ 2021 మధ్య ఈ ముగ్గురూ పాలక్కాడ్, మలప్పురం జిల్లాల్లో అద్దె ఇళ్లలో నివసించారు. ఈ సమయంలోనే ఆ వ్యక్తి బాలికపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. తల్లి కేవలం ప్రేక్షకురాలుగా ఉండటమే కాకుండా.. ఈ నేరాలకు సహకరించినట్లు నిర్ధారణ అయింది. ప్రాసిక్యూటర్లు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆ మహిళ తన కుమార్తెకు బలవంతంగా మద్యం తాగించి, బెదిరింపులకు పాల్పడిందని.. అమ్మాయి మెదడులో చిప్ అమర్చారని, నువ్వు ఈ దారుణాన్ని ఎవరికైనా చెబితే తమకు తెలిసిపోతుందని ఆ బాలికను భయపెట్టినట్లు ప్రాసిక్యూషన్ తెలిపింది. దీనితో కోర్టు ఇద్దరికి చెరో 180 ఏళ్ల జైలు శిక్షతో పాటు.. ఇద్దరు దోషులకు చెరో రూ.11.75 లక్షల జరిమానా కూడా విధించింది. ఒకవేళ జరిమానా చెల్లించడంలో విఫలమైతే వారి జైలు శిక్షకు మరో 20 నెలలు చేరుతుందని వెల్లడించింది.

కోర్టు ఈ శిక్షను పేర్కొంటూ.. చట్టంలోని వివిధ నేరాలకు గాను నిందితులు ఏకకాలంలో అనేక 40 ఏళ్ల శిక్షలను అనుభవించాలని ఆదేశించింది. దీని ద్వారా మొత్తం శిక్ష 180 సంవత్సరాలుగా మారింది. బాధితురాలికి మద్దతుగా, నిందితుల నుంచి వసూలు చేసిన జరిమానాలను ఆ బాలికకు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ప్రభుత్వ సర్వైవర్ అసిస్టెన్స్ స్కీమ్ కింద ఆమెకు అదనపు ఆర్థిక సహాయం అందించాలని జిల్లా న్యాయ సేవల అథారిటీని ఆదేశించింది.

# ఆకాశంలో అద్భుతం సూపర్ మూన్ ఆవిష్కృతం



హైదరాబాద్: కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆకాశంలో అద్భుతం ఆవిష్కృతమైంది. నవంబర్ 5వ తేదీ ఆకాశంలో చంద్రుడు సాధారణంగా కంటే పెద్దగా.. మరింత ప్రకాశవంతంగా కనిపించాడు. బుధవారం సాయంత్రం సరిగ్గా 6.49 గంటలకు చందమామ ఈ కనువిందు చేశాడు. దీనినే బీవర్ సూపర్ మూన్ అని పిలుస్తారు. పౌర్ణమి సమయంలో చంద్రుడు తన కక్ష్యలో తిరుగుతూ భూమికి అత్యంత సమీపంలోకి చేరడంతో ఈ అద్భుతం జరిగింది. ఈ సూపర్ మూన్ వేళ.. చంద్రుడు మాములు కంటే 13 శాతం పెద్దగా.. 30 శాతం ప్రకాశవంతంగా కనిపించాడు. ఈ సారి భూమికి చంద్రుడు మరింత దగ్గరగా వచ్చాడు. ఈ సూపర్ మూన్ ఈ ఏడాదిలో ఏర్పడిన రెండోది. చంద్రుడు.. భూమి చుట్టూ తిరిగే కక్ష్య పూర్తిగా వృత్తాకారంలో ఉండదు. కానీ కక్ష్యలో తిరిగే సమయంలో భూమికి చంద్రుడు దగ్గరగా.. దూరంగా వెళ్తుంటాడు. ఈ పౌర్ణమి వేళ.. చంద్రుడు తన కక్ష్యలో భూమికి సమీపానికి వచ్చినప్పుడు సూపర్ మూన్ అని పిలుస్తారు. ఈ సమయంలో భూమికి చంద్రుడు దాదాపు 3,57,000 కిలోమీటర్ల దూరంలో ఉంటారు. ఈ నేపథ్యంలో సాధారణ పౌర్ణమి కంటే చంద్రుడు పెద్దగా కనిపించాడు. చంద్రుడు చేరుకునే సమయంలో భూమి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యకు సమీపంలో ఉన్న పెరజీ వద్ద సూపర్ మూన్ సంభవిస్తోంది

# మల్టీప్లెక్సుల్లో మండుతున్న ధరలు



న్యూఢిల్లీ:దేశంలోసింగిల్ స్క్రీన్ థియేటర్లు బాగా తగ్గిపోయాయి. మల్టీప్లెక్సల హవా నడుస్తోంది. అయితే, టికెట్ రేట్ల దగ్గరినుంచి తినే వస్తువుల వరకు మల్టీప్లెక్స్‌లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మినిమం టికెట్ ధర 200 రూపాయలు పైనే ఉంటోంది. కొన్ని మల్టీప్లెక్స్‌లలో వాటర్ బాటిల్ ధర 100 రూపాయలు.. కాఫీ ధర 700 రూపాయలు ఉంటోంది. సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు మల్టీప్లెక్స్‌లకు వెళ్లే పరిస్థితి కనిపించటం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మల్టీప్లెక్స్‌లపై భారత అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యధిక ధరలు ఇలానే కొనసాగితే సినిమా హాళ్లు మూసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. మల్టీప్లెక్స్‌లలోని టికెట్ రేట్లు 200 రూపాయల వద్ద ఉండాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో పాటు మరికొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ప్రభుత్వ నిర్ణయంపై స్టే విధించింది. కానీ.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అమ్మే ప్రతీ టికెట్‌కు సంబంధించిన ఆడిటబుల్ రికార్డ్స్ మెయిన్‌టేన్ చేయాలని ఆదేశించింది. అంతేకాదు.. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు నిర్ణయంపై ఓ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహ్తా బెంచ్ తాజాగా విచారణ జరిపింది. ఇ÷చారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్ నాథ్ మాట్లాడుతూ.. 'మీరు వాటర్ బాటిల్‌కు 100 రూపాయలు, కాఫీకి 700 రూపాయలు తీసుకుంటున్నారు' అని అన్నారు. ఇందుకు మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరఫున కేసు వాదిస్తున్న అడ్వకేట్ ముకుల్ రోహత్గీ స్పందిస్తూ.. 'తాజ్ హోటల్‌లో కాఫీకి 1000 రూపాయలు తీసుకుంటున్నారు. మరి మీరు ఆ రేట్‌ను ఫిక్స్ చేస్తారా?' అని అడిగారు. ఇందుకు విక్రమ్ నాథ్ బదులిస్తూ.. 'ఈ రేట్లు స్థిరంగా ఉండాలి. సినిమా రంగం రోజురోజుకు దెబ్బ తింటోంది. ఇలాంటి సమయంలో జనం వచ్చి సినిమాను ఎంజాయ్ చేసేలా రేట్లు ఉండాలి. లేకపోతే సినిమా హాళ్లు ఖాళీగా ఉండాల్సి వస్తుంది' అని అన్నారు. ముకుల్ స్పందిస్తూ..'కర్ణాటక హైకోర్టు తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోమంటే ఎలా?. ఐడీ కార్డులు పెట్టుకుని థియేటర్లకు ఎవరు వస్తారు?' అని ప్రశ్నించారు.

# దమ్ముంటే అభివృద్దిపై చర్చిద్దాం



హైదరాబాద్: హైదరాబాద్ అభివృద్ధి పై తనతో చర్చకు రావాలని సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్ విసిరారు. హైదరాబాద్ అభివృద్ధి ఎవరి హయాంలో ఏం జరిగిందో వివరిస్తాననితెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ, సచివాలయం, గాంధీ భవన్ ఎక్కడైనా సరే.. రేవంత్‌తో చర్చకు రెడీ అని ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరాశ, నిస్పృహతో ఉన్నారని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని రేవంత్‌కు అర్థమైందని సెటైర్లు గుప్పించారు. అందుకే తనపై రేవంత్‌రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగారని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని భావించి.. రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని్గ÷ర్ అయ్యారు. ఆయన కంటే గట్టిగా తాను మాట్లాడగలనని... రేవంత్‌రెడ్డికి సమాధానం చెప్పే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు. కానీ తమ అధినేత కేసీఆర్ సూచనల తోనే రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు తాను దిగటం లేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాలని కేసీఆర్ తనకు చెప్పారని పేర్కొన్నారు. తనను వ్యక్తిగతంగా విమర్శించిన.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి రేవంత్‌రెడ్డిని తాను గౌరవిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. హోంశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్‌రెడ్డి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లో గన్, డ్రగ్ కల్చర్ పెరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్.. చెత్త సిటీ, క్రైం సిటీగా మారిందని విమర్శించారు. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు కేసీఆర్ హయాంలోనే నిర్మించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఫ్లై ఓవర్లు కట్టారో చెప్పాలని సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వంద లింకు రోడ్లు నిర్మించామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్ మాదిరిగా రేవంత్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ సిటీలో మళ్లీ తాగునీటి కష్టాలు తెచ్చింది కాంగ్రెస్ సర్కార్‌నేనని విమర్శించారు. చెత్త సమస్య పరిష్కారానికి స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి తాము శ్రీకారం చుట్టామని నొక్కిచెప్పారు. మెట్రో నిర్మించిన ఎల్అండ్ టీని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఫ్లైల ఓవర్లు, అండర్‌పాసులు నిర్మించామన్నారు. రేవంత్ ప్రభుత్వం కనీసం రోడ్లపై పడిన గుంతలనైనా పూడ్చిందా? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేదెవరో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్ హయాంలో మంచినీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను మురికికూపంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలీడేలు విధించేవారని, కేసీఆర్ పాలనలో24గంటలు నాణ్యమైన కరెంట్ అందించామన్నారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ వెలుగులు నిండాయని, గ్రీన్ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామన్నారు. 16వేల నర్సరీలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు.

# మరికొంత తగ్గిన బంగారం వెండి

హైదరాబాద్:డాలర్ బలపడుతున్న నేపథ్యంలో బంగారం ధరలు దిగొస్తున్నాయి. ఫెడ్ రేట్‌లో కోతపై కూడా ఆశలు సన్నగిల్లుతుండటంతో బంగారం రేటు నానాటికీ పడిపోతోంది. అంతర్జాతీయ ట్రెండ్స్‌ను ప్రతిఫలిస్తూ భారత్‌లో కూడా పసిడి ధరలు దిద్దుబాటుకు లోనవుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం బుధవారం ఉదయం 6.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ. 1,22,540గా ఉంది. నిన్నటితో పోలిస్తే సుమారు రూ.800 మేర ధరలో కోత పడింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,12,450 వద్ద కొనసాగుతోంది. వెండి ధరల్లో కూడా భారీగా కోత పడింది. కిలో వెండి ధర రూ.3200 మేర తగ్గి రూ.1,50,900కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర 3,969 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక డాలర్ సూచీ 0.12 శాతం మేర పెరిగి 99.99కు చేరుకుంది. గత మూడు నెలల్లో ఇదే గరిష్ఠం. దీంతో, పసిడి, వెండి ధరలు దిగొస్తున్నాయి. ఈ వారమంతా బంగారం ధరల్లో దిద్దుబాట్లు తప్పవనేది మార్కెట్ వర్గాల అంచనా.


## కర్నాటక రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

మృతులు సంగారెడ్డి జిల్లా వాసులుగా గుర్తింపు

సంగారెడ్డి: కర్ణాటకలోని హల్లిఖేడ్‌లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వ్యాను, కారు ఢీకొన్న ఈ ఘటనలో నలుగురు తెలంగాణవాసులు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ (40), రాచప్ప (45), కాశీనాథ్ (60), నాగరాజు (40)గా గుర్తించారు. వీరంతా గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయానికి వెళ్లి కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది.

# వేయిస్తంభాల గుడిలో కార్తీక పౌర్ణమి వేడుకలు

## లక్షదీపోత్సవం నిర్వహించిన అర్చకులు వేలాదిగా తరలివచ్చిన భక్తులు



హనుమకొండ: చారిత్రక వేయిస్తంభాల దేవాలయంలో కార్తిక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవరం లక్ష వత్తులతో లక్ష దీపోత్సవం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి రుద్రేశ్వరస్వామికి మంగళవాయిద్యసేవ, ఉత్తిష్టగణపతికి హరిద్రాకుంకుమా విలేపన అభిషేకం, రుద్రేవ్వరస్వామికి అఘోరపశుపత ఏకాదశ రుద్రాభిషేకం, 108 లీటర్ల పుట్టతేనేతో మధుక్షీరాభిషేకం, వేయ్యిమంది భక్తులకు, నమక, చమకాదులతో, రుద్ర అధ్యయములతో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. సుమారు 30వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. నాగపుట్టల వద్ద ఉసిరిక, తులసీ, మారేడు, వృక్షాల కింద మహిళలు ముగ్గులు వేసి తమ కోరికలు నెరవేర్చాలని దీపాలు వెలిగించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అందించిన ఉచిత మట్టి ప్రమిదలు, వత్తులు, నువ్వుల నూనెతో లక్ష దీపోత్సవాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, ఆర్యవైశ్య మహాసభ నాయకులు గట్టు మహేష్‌బాబు, కొమ్మ పూజ నిర్వహించి లక్ష దీపోత్సవాన్ని ప్రారంభించారు. 'స్వామివారిని దర్శించుకున్నవారిలో హనుమకొండ ఏసీపీ నర్సింహారావు, మాజీ జడ్పీ ఛైర్మన్ సాంబారి సమ్మారావు, హనుమకొండ, వరంగల్ ప్రధాన కోర్టు జడ్జీలు, సీఎంఆర్ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి, ప్రముఖ ఇంజినీర్ రమేశ్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనివాస్ గుప్తా, హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ స్వామివారిని దర్శించుకని అభిషేకాలు నిర్వహించారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న దుర్గగుడి చైర్మన్ మరియు ధర్మకర్త మండలి సభ్యులు





**పవిత్ర దేవాలయానికి చైర్మన్ గా ధర్మకర్త మండలి సభ్యురాలుగా వ్యవహరిస్తూ అన్యమతస్తుల సత్కారం స్వికరించిన వ్యక్తులని వెంటనే ఆ పదవులను నుండి తొలగించాలి**

**దుర్గగుడి చైర్మన్,ధర్మకర్తలకు జరిగిన అన్యమత సత్కారంపై హిందూ ధర్మ రక్షణ ప్రశ్నార్థకం?**

శ్రీ కనకదుర్గమ్మ ఆలయం దేశవ్యాప్తంగా హిందువుల ఆరాధ్య దేవాలయం మాత్రమే కాకుండా,ఆంధ్రప్రదేశ్‌లోని హిందూ భావజాలానికి ప్రతీకగా నిలుస్తుంది.ఇటువంటి పవిత్రమైన దేవస్థానం వ్యవహారాలను నడిపించే చైర్మన్ మరియు ధర్మకర్తల పదవి కేవలం పరిపాలనా స్థానం మాత్రమే కాదు,అది ఒక ధార్మిక బాధ్యత కూడాను.అయితే ఇటీవల ఈ దేవస్థానం చైర్మన్ మరియు ధర్మకర్త హింద్ సభ్యుడు, దేశ,ధర్మ ద్రోహి ఒక మైనార్టీ నేత(జమాతే ఈ ఇస్లామి అయిన టిప్పు సుల్తాన్ జయంతులు వర్ధంతులు నిర్వహించే వ్యక్తి) యొక్క కార్యాలయానికి వెళ్ళి మరీ వాళ్ళ ఇస్లాం సాంప్రదాయం ప్రకారం సత్కారం స్వీకరించటం మొన్న పత్రికల్లో చూసి హిందూ సమాజం మరియు అమ్మవారి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సనాతన హిందూ ధర్మాన్ని ప్రచారం చేస్తూ,ఆలయ సాంప్రదాయాలను గౌరవిస్తూ పీఠాధిపతులు,ధర్మాచార్యుల సత్కారాలను అందుకోవాల్సిన వీరు ఇలాంటి చర్యలకు పాల్పడటం హిందువులు జీర్ణించుకోలేని చర్యగా భావిస్తూ తక్షణమే అన్యమతస్తుల సత్కారంలో పాల్గొన్న దుర్గగుడి పాలక మండలి చైర్మన్ మరియు ధర్మకర్తలను వెంటనే బాధ్యతల నుండి తొలగించి కటిన మైన చర్యలు తీసుకోవాలని అమ్మవారి భక్తులు,హిందుబంధువుల తరపున దేవాదాయ శాఖ అధికారులు దుర్గ గుడి %జూ% గారిని మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తసలవారీగా ఉద్యమాలు చేయడానికి మూడు సంవత్సరాలకు ఒకసారి కార్మికుల మహాసభ నందు సమీక్ష జరిపి భవిష్యత్ కార్యాచరణ ఉద్యమాలకు వేదిక




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు నవంబర్ 5 బుధవారం కానుందని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జే నాగరాజు కే ఇస్మాయిల్ సి ఐ టి యు అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు ఆధ్వర్యంలో పత్రికా ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేయుచున్నారని ప్రతిపక్ష పార్టీలుగా ఉన్నప్పుడు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అధికారంలోకి రాగానే తుంగలో తొక్కుతున్నారని అలాగే మున్సిపల్ కార్మికులను సన్మానాలు పేరుతో వీరి హక్కులు కాలు రాస్తున్నారని తెలిపారు కూటమి ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుపరిచి 8 గంటల పని విధానాన్ని రద్దు పరచి 12 గంటలు 13 గంటలు అదనపు గంటలు పని చేయాలని జీవో తీర్మానం చేయడం కార్మిక వ్యతిరేకమని సిఐటియు మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు విమర్శించారు భవిష్యత్ కాలంలో మున్సిపల్ కార్మికుల హక్కుల గురించి రాజీలేని ఉద్యమాలకు కార్మికుల సిద్ధం కావాలని నాయకులు పిలుపునిచ్చారు ఆరవ తేదీ జరుగు మున్సిపల్ కార్మికుల మూడవ జిల్లా మహాసభకు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కే నాగభూషణం సిఐటియు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎండి అంజి బాబు గారు అలాగే స్థానిక మండల నాయకులు పట్టణ నాయకులు మహాసభకు హాజరవుతున్నారని తెలిపారు ఈ మహాసభలను మున్సిపల్ కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

# మురికికుంటగా మారిన ప్రభుత్వ పాఠశాల






**పాఠశాల సమస్యలను పరిష్కరించి నాణ్యమైన విద్యను అందించండి**

**పి డి ఎస్ యు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 5 :**

దళితవాడలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పరిస్థితి అధ్వానంగా మారి రోగాలకు నిలయంగా తయారయింది ఇది స్కూల్ పరిస్థితి.నందికొట్కూరు మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో దళితుల వాడలో ఉన్న మండల పరిషత్ పాఠశాలను బుధవారం ప్రగతిశీలా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పిడిఎస్యు ) సందర్శించి ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి పి.మద్రిస్వామి మాట్లాడుతూ

గత కొన్ని సంవత్సరాల క్రితం దామగట్ల గ్రామాన్ని దత్తతు తీసుకొని దళితవాడలో స్పెషల్ కోటలో షెడ్యూల్ క్యాస్ట్ కు పాఠశాల కట్టించింది. కానీ నేడు అభివృద్ధికి నోచుకోక మురికికుంటగా మారి పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు పెరిగి విషపురుగుల స్థావరంగా మారిందన్నారు.అదేవిధంగా ప్రదేశంలో నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్,రైతు పనిముట్లు పెట్టడం వల్ల విద్యార్థులకు అసౌకర్యంగా ఉండటం మరియు కాంపౌండ్ వాల్,నీటి సౌకర్యం లేక.వంటగది శిథిలావస్థకు గురవుతూన్నప్పటికీ పర్యవేక్షణాధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించ లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి నోచుకొని దుస్థితిలో ఉందన్నారు. కాబట్టి ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో ని పాఠశాలల ను అభివృద్ధి చేసి నాణ్యమైన విద్యను అందించేందుకు సహకరించాలని అన్నారు.లేనియెడల పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి క్షేత్రస్థాయిలో ఆందోళనలు చేపడుతాం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు డివిజన్ సహాయ కార్యదర్శిలు అసిఫ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయండి: ఏపీఓ రామన్న

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 5**



ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క శ్రామికునికి కచ్చితంగా ఈకేవైసీ చేయాలని ఏపీఓ రామన్న అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఓ రామన్న మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఈకేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే ఉపాధి హామీ పనులకు డిమాండ్ తీసుకోవాలని, ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి చేసిన వారికి ఐరిస్తో కలిగిన హాజరు తీసుకున్నప్పుడు మాత్రమే పేమెంట్ చేయడానికి వీలవుతుందని తెలిపారు. అలాగే ఈ కేవైసీ ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. అలాగే పండ్ల తోట పెంపకం చేపడుతున్న వేతన దారులకు కచ్చితంగా ఐరిస్తో కలిగిన హాజరు పంపించాలని తెలిపారు. అలాగే ఇప్పటివరకు చేసిన పనులకు సకాలంలో వర్క్ ఫైల్స్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూ డైరెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 5:**





కర్నూలు పట్టణంలోని, బార్ అసోసియేషన్ ఆఫీస్ నందు ఏపీ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్– జి.నాగముని కి చిన్ననాటి మిత్రులు వెల్దుర్తి సుధీర్, న్యాయవాది ఆంజనేయులు, జి. నాగముని కి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసి పూలమాలలతో ఘనంగా సత్కరించినా న్యాయవాది వెల్దుర్తి సుధీర్ మాట్లాడుతూ ఏపీడబ్ల్యు డైరెక్టర్గా జి నాగముని రాణించి మునుముందు కూటమి ప్రభుత్వంలో మరిన్ని గౌరవ పదవుల అధిరోహించి ప్రజల ఆదర అభిమానులకు పొందాలని న్యాయవాదు కోరుకుంటు మరొకసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# జ్వాలాతోరణం ప్రత్యేక పూజలో మున్సిపల్ చైర్మన్

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 5 :**



కార్తీక మాసం సందర్భంగా కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని నందికొట్కూరు పట్టణంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా జ్వాల తోరణం, పల్లకి సేవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తజనాలతో కిక్కిరిసుంచింది కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు కార్తీకదీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్వాలతోరణం ఘనంగా నిర్వహించినందుకు మున్సిపల్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కేదారేశ్వర అప్పా, నంది కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, శివా రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక సప్తాహం

**:డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తి.తి.దే.**




**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 5 :**



నందికొట్కూరు పట్టణం, కోటవీధిలో కొలువైన శ్రీ వీరభద్ర భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు గత ఏడు రోజుల నుండి జరుగుతున్న ధార్మిక సప్తాహం బుధవారం జ్వాలాతోరణం, తులసిమొక్కల వితరణ, కార్తీకదీపోత్సవంతో అత్యంత వేడుకగా ముగిసినది. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు విశిష్టమైన వ్యక్తులచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక శ్రీ గురుబసవేశ్వర సేవాసమితిచే పారాయణాలు, భజనలు, శ్రవణానందకరంగా సాగినది. ఈ కార్యక్రమాన్ని కాళ్కూరి లక్ష్మీ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయకమిటీ అధ్యక్షులు శంకరప్ప, షరాఫ్ చక్రధర్, అర్చకులు చంద్రశేఖరయ్య, ధర్మ ప్రచారమండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, జి. వేంకట రమణయ్య, సాపూరు పార్వతమ్మ, వరలక్ష్మి, సోమిశెట్టి లత, రాధ, సుగుణ, ప్రియాంక, నాగమనెమ్మ, అనిత, జ్యోతి, మల్లీశ్వరితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అభినందనలు కాదు...ప్రోత్సాహం అందించండి !

మనదేశంలో క్రీడల్లో గెలిచాకనే అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతాయి. కానీ ఆడుకోవడానికి పాఠశాల స్థాయిలో లేదా కాలేజీ స్థాయిలో ప్రోత్సాహం మాత్రం అంతంత మాత్రమే. ఏ ప్రభుత్వం వచ్చినా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం అంటుందే తప్ప..ఆచరించి చూపడం లేదు. ఈ విధానం మారలి. క్రీడలకు ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలి. ఆర్థికంగా వారికి అండగా నిలవాలి. క్రీడ ఏదైనా నేర్చుకునేం దుకు అవసరమైన వసతులు కల్పించాలి. అప్పుడే భారత్ ప్రపంచస్థాయిలో సగర్వంగా నిలబడగలుగు తుంది. క్రీడాకరులు అందుకు సిద్దంగా ఉన్నారు. ఇటీవలి మహిళా క్రికెట్ కప్ విజేతల ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. ఇందులో ఆడిన వారంతా దేశం కోసం చెమటోడ్చారు. తాము పడ్డ కష్టాన్ని మరచిపోయి, దేశ కీర్తిపతాకను రెపరెపలాడించారు. ఈ క్రమంలో ఐదు దశాబ్దాల కలను భారత మహిళలు సాకారం చేశారు. ఆకాశమే హద్దుగా అద్భుత ప్రదర్శనతో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని అమ్మాయిల జట్టు ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచింది. అడ్డంకులన్నీ అధిగమించి, బలమైన దక్షిణాఫ్రికా జట్టును 52 పరుగులతో ఓడించడం ద్వారా భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించింది. దీంతో దేశం గర్వించింది. అయితే దీని వెనక ఒక్కో అమ్మాయి వ్యథాభరిత జీవితం ఉంది. క్రికెట్‌లో తాము రాణించడానికి వ్యక్తిగతం గా ఎంతో శ్రమించారు. ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. 1973లో మనదేశంలో మహిళా క్రికెట్ సంఘం ఏర్పడిన తర్వాత అంతర్జాతీయ పోటీల్లో భారత మహిళల ప్రస్థానం మొదలైంది. తొలితరం క్రికెటర్లు సొంత బ్యాటు, కిట్టు లేకపోయినా, జనరల్ బోగీల్లో ప్రయాణిస్తూ సొంత డబ్బులపైనో, చందాల పైనో ఆధారపడి దేశం తరపున ఆడారు. ఆ తరువాత స్పాన్సర్లు ముందుకు రావడం, 2005లో బిసిసిఐ పరిధిలోకి రావడం జరిగాయి. 2022లో పురుషుల, మహిళల జట్ల మధ్య వేతన సమానత్వాన్ని, మహిళల ప్రీమియర్ లీగ్‌ను ప్రవేశపెట్టడం,అంతర్జాతీయ క్రికెటర్లతో ఆడే అవకాశం లభించడం, ప్రతిభావంతులైన క్రికెటర్లు వెలుగులోకి రావడం

వంటి పరిణామాలతో మహిళల క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లాయి

. ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న కష్టనష్టాలు అన్నీ దేశం కోసమే అని చెప్పక తప్పదు. తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసమో లేదా డబ్బు సంపాదన కోసమో వారు ఆడలేదు. వారు భారత పతకాను ఎగరేయడం వెనక ఉన్న కష్టాలను తెలుసుకుని ప్రోత్సాహనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాలి. అవసరమైతే కేంద్రమే క్రీడలకు సంబంధించి ప్రోత్సాహక కమిటీని ఏర్పాటు చేసి ఇలాంటి కష్టాలను అధిగమించేలా చేయాలి.

ఉత్తేజిత దినపత్రిక

## ఎమ్మిగనూరు మరియు సర్దార్ పురం (వెంకటాపురం) పొలం పిలుస్తోంది కార్యక్రమం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**






ఎమ్మిగనూరు నవంబర్ 5 బుధవారం మరియు సర్దార్ పురం (వెంకటాపురం) పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడమైనది ఇందులో భాగంగా రైతులకు " లిభూమాత రక్షణ కమిటీ" గురించి వివరించడమైనది ఇందులో ముఖ్యంగా రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడటం విచక్షణ రహితంగా పురుగుమందులు వాడడం దీనివల్ల భూమి మరియు వాతావరణం కాలుష్యం అవ్వడమే కాకుండా దిగుబడి చాలా వరకు తగ్గిపోతుంది మరియు విలేజ్ కమిటీలో ఎవరెవరు సభ్యులు ఉంటారు వాటి గురించి వివరించి ఇక్కడ గ్రూపులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది, ప్రతి గ్రామంలో భూమాత రక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది మరియు రబీలో వేసి వ్యవసాయ పంటలకు సలహాలు సూచనలు ఇవ్వడం అనేది ఇందులో భాగంగా ఖరీఫ్ లో వేసిన ప్రతి పంటకు కేంద్ర ప్రభుత్వం వారు సిసిఐ మద్దతు ధరతో రూ.8100/–కొనుగోలు చేస్తున్నారు కావున రైతులందరూ ముందుగా మీ రైతు సేవ కేంద్రాలలోకి వెళ్లి సీఎం ఆప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత కపాస్ యాప్ లో మీరు కావలసిన తేదీని మరియు జిన్నింగ్ మిల్లును సెలెక్ట్ చేసుకుని కంప్లీట్ చేసుకుంటే మీరు సెలెక్ట్ చేసిన తేదీకి స్లాట్ బుకింగ్ అవుతుంది మరియు రైతు మొబైల్ కి మెసేజ్ వస్తుంది, కావున రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలిఈ కార్యక్రమానికి ఏఈవోలు నరసింహ,వినోద్ గ్రామ సభ్యులు మరియు రైతులు ఎంపీఈవో వెంకటేష్ పాల్గొన్నారు..ఎం. శివ శంకర్.మండల వ్యవసాయ అధికారి.ఎమ్మిగనూరు.

## పత్తి రైతులకు అన్యాయం చేయొద్దు .

**ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర తక్కువ లేకుండా ఇవ్వాలి.**

**వినతి పత్రం అందజేస్తున్నఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ , నాయకులు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు నవంబర్ 5 బుధవారం నవంబర్ పత్తి రైతులకు అన్యాయం చేయొద్దని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర తక్కువ లేకుండా ఇవ్వాలని ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు సెక్రటరీ చంద్రమౌళికి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు సి హనుమంత కోటకొండ సూరి డిమాండ్ చేశారు. బుధవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు సెక్రటరీ చంద్రమౌళికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అత్యధికంగా పత్తి పంట సాగు చేసినట్లు ఆయన తెలిపారు అధిక వర్షాలు తుఫాను కారణంగా పత్తి పంట బాగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఒక ఎకరాకు 10 క్వింటాల్లో పైన దిగుబడి వచ్చేటువంటి పత్తి కేవలం రెండు క్వింటాలు మూడు క్వింటాలు మాత్రమే వస్తున్నధని ఫలితంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేసిన ఫలితంగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు కానీ తేమ శాతం ఎక్కువ ఉన్నదని పేరుతో రైతులకు అన్యాయం చేస్తున్నట్లు దీనిని అరికట్టకపోతే రైతులు తీవ్రంగా నచ్చపోతారని కొనుగోలు కేంద్రాలు పెట్టినప్పటికీ వృధా అయ్యే అవకాశం ఉందని కాబట్టి 15% తేమపైగా ఉన్నప్పటికీ పతిని పూర్తిగా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రతి రైతుకు వచ్చేటట్లు చేయాలని కోరారు వ్యవసాయ శాఖ మంత్రి ప్రతి కేజీ పత్తి రైతును కొనుగోలు చేస్తానని ప్రకటనలు చేశారని దానికి అనుగుణంగా పత్తిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి న్యాయమైన ధర ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు వినతి పత్రం స్వీకరించిన మార్కెట్ యార్డ్ కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రభుత్వానికి తెలియజేసి పూర్తిస్థాయిలో పత్తి పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరసింహులు వీరేషు కొండారెడ్డి నరసింహుడు పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు

## తుంగభద్రా డ్యాం నీటి విడుదలపై స్పష్టత ఇవ్వండి.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు నవంబర్ 5 బుధవారం

ఆంధ్ర, కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాలకు సాగు తాగునీరు సరఫరా చేస్తున్న హొస్పేట డ్యాం గేట్లు మార్పు చేయడం గురించి మనందరికీ తెలిసిందే. గత సంవత్సర కాలం నుండి డ్యాం గేట్లు మార్పు జరుగుతుందని ఇందుకు ఈ సంవత్సరం రెండవ పంటకు నీరు ఉండదని చర్చించుకుంటూ ఉన్నాము. కర్ణాటకలో ఈ సమస్యపై రైతులు ఆందోళన చేస్తున్నారు. ఇందుకు అక్కడ అధికార ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా ఒకరిపై ఒకరు విమర్శ చేసుకుంటున్నారు. కానీ రెండో పంటకు నీటి విడుదల చేస్తారా? లేదా? అన్న విషయాలు ఇంకా చర్చగానే ఉన్నాయి. మన కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం లోని నియోజక వర్గాల్లో ఈ సమస్యపై ఎటువంటి స్పష్టత రాలేదు. కర్ణాటక ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఒక్కో గేటు మార్చడానికి 15 రోజులు పడుతుంది. గేట్లు మార్చే సమయంలో డ్యామ్ లో నీరు 40 టి ఎం సి లకు మించి ఉండడానికి వీలు లేదు. ఇది కేవలం తాగునీటి సరఫరాకు సరిపోవచ్చు. అంతేకాకుండా లో 80 టీఎంసీలకు మించి నీటి నిల్వ చేయకూడదని సెంట్రల్ వాటర్ బోర్డ్ నిర్ణయించింది. దీని కారణంగా రైతులకు రెండవ పంటకు నీరు ఇవ్వడం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రైతుల ఆందోళనలను శాంత పరచడానికి ఒక్కో రాజకీయ పార్టీ వారికి అనుకూలంగా మాట్లాడడం జరుగుతోంది. ఇందువలన రైతులు రెండో పంట ప్రారంభించే విషయంలో సందిగ్ధంలో పడ్డారు. మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు రైతులకు ఎప్పటినుంచి ఎప్పటి వరకు నేటి సరఫరా చేయగలరో స్పష్టంగా తెలపాల్సిన బాధ్యత ఉంది. నీటి సరఫరా చేయలేని పక్షంలో అది కూడా ఇప్పుడే స్పష్టం చేయాలి. రైతుల తృప్తి కోసం అనుమానాలతో ఉన్న ప్రకటనలు చేయకూడదు. కోనేరు నాగేంద్ర ప్రసాద్.

## జర్నలిస్టుల పక్షాన పోరాటమే లక్ష్యం

**ఏపీడబ్ల్యూజేఎఫ్ 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి బి మద్దిలేటి, రాష్ట్ర కమిటీ సభ్యుడు గోరంట్లప్ప**

**కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టులకు రక్షణ కరువు**

**ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ ని కట్ చేసి సంబరాలు జరుపుకున్న జర్నలిస్టులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి నివేదించినట్లు వెల్లడించిన రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ deputy డైరెక్టర్ జయమ్మ వివరణ**



జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే ఏపీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర సభ్యుడు గోరంట్లప్ప పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమాచార శాఖ కార్యాలయావరణలో ఏపీడబ్ల్యూజేఎఫ్ 19వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం శివశంకర్, ఎర్రమల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాసి కమిటీ సభ్యుడు గోరంట్లప్ప, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ హాజరై కేకును కట్ చేశారు. నిరంతరం జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ మరెన్నో దినోత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర కమిటీ సభ్యుడు గోరంట్లప్ప మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క సమస్యను కూడా పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. అధికారంలో లేని సమయంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ భ్రమలు కల్పించి.. అధికారంలోకి వచ్చాక ఒక సమస్యను పరిష్కరించడం లేదని విమర్శించారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లను ఎందుకు మంజూరు చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాల విషయంలో కూటమి ప్రభుత్వ నేతలు పూటకో మాట మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎక్కడికక్కడే మీడియా స్వేచ్ఛ ను హరించి జర్నలిస్టులపై కేసులు పెట్టడం అన్యాయమన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు రక్షణ చట్టం తేవాలని కోరుకున్న పట్టించుకోవడం లేదన్నారు. దీంతో రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు నిత్య కృతమైనట్లు చెప్పారు. మరోవైపు జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో 50% ఫీజు రైతు ఇప్పించాలని అధికారులను కోరారు. సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. త్వరలోనే అక్రిడేషన్ లతోపాటు ఇళ్ల స్థలాల అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని చెప్పారు. జిల్లాలో జర్నలిస్టులు ఎక్కడైనా సమస్యలను ఎదుర్కొంటుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ హుస్సేన్, సాక్షి, ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జిలు శ్రీనివాసులు నాయుడు, పానుగంటి చంద్రయ్య, సీనియర్ రిపోర్టర్లు చంద్రశేఖర్, చంద్రమోహన్ , వినయ్ కుమార్, రవి ప్రకాష్, రామకృష్ణ, ప్రతాప్, అనిల్, మణిబాబు, నర్సిరెడ్డి, భాస్కరరావు, బాలకృష్ణ, ఓర్వకల్ మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసం... అక్షర వికాసం..



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 5**

ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులైన వయోజనులలో అక్షర వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కర్నూల్ వెలుగు ఏపిఓ ప్రతాప్, సూపర్వైజర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు ఏపీఓ రామన్న తో కలిసి ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ శ్రామికుల్లో నిరక్షరాస్యతను తగ్గించి వారిలో అక్షర వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అందులో భాగంగానే ప్రతి ఒక్కరికి ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా చదువు నేర్పించి, అక్షరాస్యతను పెంపొందించాలని తెలిపారు. ఉపాధి హామీ శ్రామికుల అక్షర పరిజ్ఞానం నింపేందుకు 40 మంది వాలంటరీలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బందికి అక్షరాంధ్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## శ్రవణం'ను పరిశీలించిన టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, నవంబర్ 05.**

టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవేంకటేశ్వర శ్రవణం సంస్థను టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ బుధవారం పరిశీలించారు. ముందుగా శ్రవణంకు ఈవో చేరుకోగానే టిటిడి డిఈవో శ్రీ వెంకట సునీల్, ఎస్.ఈలు శ్రీ వేంకటేశ్వర్లు, శ్రీ మనోహరం, శ్రవణం సిబ్బంది స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, వినికిడి లోపంగల పిల్లలకు ఆధునిక పద్ధతుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ముందుగా పిల్లల తల్లులతో ఈవో మాట్లాడారు. సమయానికి పాలు, బిస్కెట్లు, టిఫిన్, అన్నం అందుతుందా, తాగునీరు, శిక్షణ ఎలా ఉంది, శిక్షణలో పురోగతి ఉందా, శిక్షణపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా, సౌకర్యాలు ఎలా ఉన్నాయని పిల్లల తల్లులను అడిగి తెలుసుకున్నారు. గంగాధర నెల్లూరు, పుంగనూరు, గుంటూరు, విశాఖ, అనంతపురం, చిత్తూరు తదితర ప్రాంతాల పిల్లల తల్లులతో ఈవో మాట్లాడారు.శ్రవణంలో చేరాక పిల్లల మాటల ఉచ్ఛరణ, మాటలను అర్థం చేసుకునే సామర్థ్యంలో పురోగతి ఉందా అని తెలుసుకున్నారు. తరగతి గదులలో ఆధునిక వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డే స్కాలర్ పిల్లలకు మధ్యాహ్న భోజనం సదుపాయం, శిక్షణ పూర్తి అయ్యాక ఆధునిక వినికిడి పరికరాలు అందించే అంశం, మెరుగైన బోధనాంశాలు, బోధనా పద్ధతులు, స్టేషనరీ, స్టడీ మెటీరియల్, పాఠ్యాంశాలు తదితర అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక తయారు చేయాలని డిఈవో శ్రీ టి. వెంకట సునీల్ ను ఆదేశించారు.

తరగతి గదులు బాగా పాత పడ్డాయని, లైటింగ్, బోధనా పరికరాలు ఉంచేందుకు అవసరమైన ఇంజనీరింగ్ పనులు చేపట్టాలన్నారు.ఏడాది, ఏడాదిన్నర, రెండేళ్లు, మూడేళ్ల పిల్లలకు బోధిస్తున్న పద్ధతులను దగ్గరుండి పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆడియో, వీడియో, ఆట, పాటల ద్వారా పిల్లలు సులువుగా గ్రహించగలుతారని, సరళమైన పద్ధతుల ద్వారా పిల్లలకు బోధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శ్రీ జీ. భానుప్రకాష్ రెడ్డి, ఈఈ శ్రీ జగన్మోహన్ రెడ్డి, డిఈ శ్రీమతి సరస్వతి, శ్రవణం ప్రాజెక్ట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తి రైతులకు అన్యాయం చేయొద్దు .






**-ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర తక్కువ లేకుండా ఇవ్వాలి.**


**వినతి పత్రం అందజేస్తున్నఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ , నాయకులు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు నవంబర్ 5 బుధవారం నవంబర్ పత్తి రైతులకు అన్యాయం చేయొద్దని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర తక్కువ లేకుండా ఇవ్వాలని ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు సెక్రటరీ చంద్రమౌళికి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు సి హనుమంతు కోటకొండ సూరి డిమాండ్ చేశారు. బుధవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు సెక్రటరీ చంద్రమౌళికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జి.రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అత్యధికంగా పత్తి పంట సాగు చేసినట్లు ఆయన తెలిపారు అధిక వర్షాలు తుఫాను కారణంగా పత్తి పంట బాగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఒక ఎకరాకు 10 క్వింటాల్లో పైన దిగుబడి వచ్చేటువంటి పత్తి కేవలం రెండు క్వింటాలు మూడు క్వింటాలు మాత్రమే వస్తున్నధని ఫలితంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేసిన ఫలితంగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు కానీ తేమ శాతం ఎక్కువ ఉన్నదని పేరుతో రైతులకు అన్యాయం చేస్తున్నట్లు దీనిని అరికట్టకపోతే రైతులు తీవ్రంగా నచ్చపోతారని కొనుగోలు కేంద్రాలు పెట్టినప్పటికీ వృధా అయ్యే అవకాశం ఉందని కాబట్టి 15% తేమపైగా ఉన్నప్పటికీ పతిని పూర్తిగా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రతి రైతుకు వచ్చేటట్లు చేయాలని కోరారు వ్యవసాయ శాఖ మంత్రి ప్రతి కేజీ పత్తి రైతును కొనుగోలు చేస్తానని ప్రకటనలు చేశారని దానికి అనుగుణంగా పత్తిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి న్యాయమైన ధర ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు వినతి పత్రం స్వీకరించిన మార్కెట్ యార్డ్ కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రభుత్వానికి తెలియజేసి పూర్తిస్థాయిలో పత్తి పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరసింహులు వీరేషు కొండారెడ్డి నరసింహుడు పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు






# బిగ్ బాష్ లీగ్ నుంచి తప్పుకున్న అశ్విన్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత.. ఆస్ట్రేలియాలో జరగబోయే బిగ్ బాష్ లీగ్?లో ఆడటానికి సిద్ధమైన భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. బీబీఎల్ తదుపరి సీజన్‌లో సిడ్నీ థండర్ తరఫున ఆడడం దాదాపు ఖాయమైనప్పటికీ, గాయం కారణంగా ఆయన ఈ లీగ్ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. అశ్విన్ గనుక ఆడి ఉంటే, బీబీఎల్లో ఆడిన మొట్టమొదటి భారత పురుష క్రికెటర్‌గా చరిత్ర సృష్టించి ఉండేవారు. అశ్విన్‌కు అయిన గాయం ఏమిటి? ఎప్పుడు తిరిగి వచ్చే అవకాశం ఉంది? వంటి వివరాలు ఈ వార్తలో చూద్దాం. భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ క్రికెట్ మైదానంలోకి తిరిగి రావడానికి మరింత వేచి చూడాల్సి వస్తుంది. మోకాలి గాయం కారణంగా ఆయన ఆస్ట్రేలియాలో జరగబోయే బిగ్ బాష్ లీగ్ 15వ సీజన్ నుంచి తప్పుకున్నారు. అశ్విన్ బీబీఎల్ లో సిడ్నీ థండర్ జట్టు తరఫున పూర్తి సీజన్ ఆడటానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒకవేళ అశ్విన్ ఆడి ఉంటే బీబీఎల్ చరిత్రలో ఆడిన మొట్టమొదటి భారత పురుష క్రికెటర్‌గా నిలిచి ఉండేవారు. కానీ గాయం కారణంగా ఈ చారిత్రక అవకాశం ప్రస్తుతానికి మిస్ అయింది. అశ్విన్ త్వరగా కోలుకుంటే, సీజన్ మధ్యలో సిడ్నీ థండర్ జట్టు అతన్ని తిరిగి ఆడటానికి ఆహ్వానించే అవకాశం ఉంది. అశ్విన్ స్వయంగా సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేసి, తన గాయం, బీబీఎల్ నుంచి వైదొలగడం వెనుక కారణాలను తెలియజేశారు. "బీబీఎల్ తదుపరి సీజన్‌కు చెన్నైలో సిద్ధమవుతున్న సమయంలో నాకు మోకాలిలో గాయం అయింది. పరీక్షల తర్వాత, నేను బీబీఎల్ 15లో ఆడలేనని తెలిసింది" అని అశ్విన్ తన ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియన్ అభిమానుల ముందు ఆడటానికి తాను ఎంతగానో ఉత్సాహంగా ఉన్నానని, కానీ ఈ నిర్ణయం తీసుకోవడం తనకు బాధ కలిగించిందని ఆయన వ్యక్తం చేశారు.

సిడ్నీ థండర్ ఆటగాళ్లు, సిబ్బంది తనకు పూర్తి మద్దతు ఇచ్చారని అశ్విన్ తెలిపారు. మైదానంలో లేకపోయినా, తాను థండర్ మహిళా, పురుషుల జట్లను ఉత్సాహపరుస్తూ ఉంటానని చెప్పారు. రవిచంద్రన్ అశ్విన్ అదే సంవత్సరంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత బీబీఎల్ లో ఆడాలని నిర్ణయించుకున్నారు. అశ్విన్ ఈ సంవత్సరం ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. ఆ తరువాత అంతర్జాతీయ లీగ్‌లలో ఆడటానికి మొగ్గు చూపాడు. బిగ్ బాష్ లీగ్ 15వ సీజన్ డిసెంబర్ 14 నుంచి జనవరి 25 వరకు జరగనుంది.




# పెరిగిన మహిళా క్రికెటర్ల బ్రాండ్ విలువ

కప్? ఫైనల్?లో భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించి తొలిసారిగా విశ్వవిజేతగా నిలిచింది. పురుష క్రికెటర్ల మాదిరిగానే తమ ప్రభావాన్ని చూపి వన్డే ప్రపంచకప్‌ను తమ సొంతం చేసుకుంది భారత మహిళా జట్టు. తమ సత్తా ఏంటో ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ విజయంతో మహిళా క్రికెటర్లపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుసింది. వరల్డ్‌కప్ విజయంతో టీమ్‌ఇండియా మహిళా క్రికెటర్లకు గౌరవం, గుర్తింపు మాత్రమే కాకుండా, వాణిజ్య విలువ కూడా ఆకాశాన్నంటింది. ఇప్పుడు వీరిని బ్రాండ్ ప్రపంచం కొత్త స్టార్‌లుగా చూస్తోంది. మొత్తంగా చూస్తే ఈ ప్రపంచ కప్? విజయం భారత మహిళా క్రీడాకారిణులకు ఒక కొత్త శకానికి నాంది పలికింది. మహిళా వరల్డ్‌కప్ ఫైనల్ ముగిసిన 24 గంటల వ్యవధిలోనే హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి ఆటగాళ్ల బ్రాండ్ విలువలు 25 నుంచి 100 శాతం వరకూ పెరిగినట్లు సమాచారం. అదే సమయంలో వీరి సోషల్ మీడియా ఫాలోవర్లు కూడా విపరీతంగా పెరిగారు. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై అద్భుత ప్రదర్శనతో 127 పరుగులు (134 బంతుల్లో, 14 ఫోర్లతో) చేసి నాటౌట్‌గా నిలిచిన జెమీమా రోడ్రిగ్స్ ప్రస్తుతం అత్యంత డిమాండ్‌లో ఉన్న మహిళా స్టార్ క్రికెటర్?గా ముందంజలో ఉంది. సెమీ ఫైనల్? ముగిసిన తర్వాత ఆమెకు బ్రాండ్?ల నుంచి విపరీతమైన ఆసక్తి కనిపించింది. ఆమె బ్రాండ్ విలువ 100 శాతం పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

ఇప్పుడు ఆమె ఒక్కో బ్రాండ్‌కు రూ.75 లక్షల నుంచి రూ.1.5 కోట్ల వరకు ఛార్జ్ చేస్తోందట. జెమీమా ఇప్పటికే రెడ్‌బుల్, బోట్, సర్ఫ్‌ఎక్స్‌ఎల్ వంటి ప్రముఖ బ్రాండ్‌లకు అంబాసడర్‌గా వ్యవహరిస్తోంది. దేశంలో అత్యధిక పారితోషికం పొందుతున్న మహిళా క్రికెటర్‌గా స్మృతి మంధాన కొనసాగుతోంది.

ప్రస్తుతం ఆమె రక్సోనా, నైక్, హ్యుందాయ్, హెర్బాలైఫ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గల్ఫ్ ఆయిల్, పీఎన్‌బీ మెట్‌లైఫ్ ఇన్సూరెన్స్ వంటి 16 ప్రముఖ బ్రాండ్‌లకు అంబాసడర్‌గా ఉంది. ఒక్కో బ్రాండ్ ఎండార్స్‌మెంట్ ద్వారా రూ.1.5 నుంచి రూ.2 కోట్ల వరకు సంపాదిస్తున్నట్లు తెలిసింది. మొదటి సారిగా ఐసీసీ ప్రపంచ కప్?ను గెలుచుకున్న తర్వాత మైదానంలో భావోద్వేగపూరితమైన దృశ్యం ఆవిష్కృతమైంది. గెలుపు అనంతరం భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్?ప్రీత్ ?కోచ్? అమోల్? మజుందార్? పాదాలను తాకి నమస్కరించింది. దీంతో భారత గురు-శిష్య సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ చర్య నిలిచింది. మజుందార్? వెంటనే ఆమెను ఆప్యాయంగా పైకిలేపారు. కాగా ఈ విజయం కోచ్?, కెప్టెన్? ఇద్దరి కళ్లలో ఆనంద బాష్పాలను నిపింది.

# త్వరలో పెళ్లి బంధంలోకి స్మృతి అడుగు



ప్రపంచ ఛాంపియన్ స్మృతి మంధాన త్వరలో వివాహం చేసుకోబోతున్నారు. స్మృతి తన ప్రియుడు పలాష్ ముచ్చల్ తో పెళ్లి చేసుకోనున్నారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ దాదాపు 6 సంవత్సరాలుగా ఒకరితో ఒకరు ఉన్నారు. భారతదేశం ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కూడా పలాష్, స్మృతితో కనిపించారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వరల్డ్ కప్ ట్రోఫీతో ఫోటో దిగారు. ఈ జంట భారతదేశం సాధించిన విజయాన్ని కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. పలాష్ తన చేతిపై స్మృతి మంధానా పేరుతో టాటూ కూడా వేయించుకున్నారు. పలాష్ తన సోషల్ మీడియాలో దీని ఫోటోను కూడా షేర్ చేశాడు. పలాష్ ముచ్చల్ సంగీత దర్శకుడు. పలాష్ సోదరి, గాయని పలక్ ముచ్చల్‌తో కూడా స్మృతి మంధానకు మంచి సంబంధం ఉంది. పలక్ ముచ్చల్ స్మృతి పుట్టినరోజున కలిసిన ఫోటో కూడా షేర్ చేసింది. పలాష్ 'తూ హి హై ఆషికీ', 'పార్టీ తో బనతీ హై' వంటి హిట్ పాటలపై వర్క్ చేశారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ లవ్ స్టోరీ 2019లో ప్రారంభమైంది. పలాష్ తన సోదరి పలక్ ముచ్చల్ ముందు స్మృతికి ప్రపోజ్ చేశాడు, ఆమె కోసం చాలా అందమైన పాట కూడా పాడాడు. పలాష్ ముచ్చల్ స్మృతి మంధానతో తన సంబంధం గురించి జూలై 2024లో వెల్లడించాడు, అప్పుడు వారి సంబంధానికి ఐదు సంవత్సరాలు పూర్తయ్యాయి. పలాష్ ఇటీవల మాట్లాడుతూ స్మృతి మంధానా త్వరలో ఇండోర్ కోడలు కాబోతోందని కూడా చెప్పాడు. ఆనంద బజార్ పత్రిక ప్రకారం, ఈ జంట వివాహం నవంబర్ 20, 2025 న జరగవచ్చు. వీరి వివాహం స్మృతి స్వస్థలమైన సాంగ్లీలో జరగవచ్చు.



# బీసీసీఐపై అభిమానులు తీవ్ర ఆగ్రహం

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ.. తొలి ప్రపంచకప్‌ను ముద్దాడింది. 2005, 2017లో తృటిలో చేజారిన కప్‌ను ఈ సారి ఏ తప్పిదం చేయకుండా ఒడిసి పట్టుకుంది. ఫైనల్ ఒత్తిడిని చిరునవ్వుతో ఛేదిస్తూ తొలిసారి ఫైనల్ చేరిన సౌతాఫ్రికాను మట్టికరిపించింది. 1983 ప్రపంచకప్ విజయం భారత్‌లో క్రికెట్ క్రేజ్‌ను పెంచితే.. అమ్మాయిల తాజా విజయం మగువల క్రికెట్‌కు ఆదరణ పెంచనుంది. చిరస్మరణీయ విజయం సాధించిన భారత మహిళల జట్టు విజయోత్సవ ర్యాలీ ఉంటుందని భావించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. ఇప్పటి వరకు బీసీసీఐ ఎలాంటి విజయోత్సవ వేడుకలు నిర్వహించలేదు. ఆటగాళ్లంతా తమ స్వస్థలాలకు కూడా వెళ్లిపోయారు. ధోనీ, రోహిత్ ప్రపంచకప్ గెలిచినప్పుడు నిర్వహించిన ఓపెన్ బస్ పరేడ్ తరహాలో అమ్మాయిల విజయాన్ని కూడా బీసీసీఐ సెలెబ్రేట్ చేస్తుందని అంతా భావించారు. కానీ బీసీసీఐ అలాంటి ఏర్పాట్లు ఏం చేయలేదు. దాంతో అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమ్మాయిలకు ఒక న్యాయమా? పురుష క్రికెటర్ల ఒక న్యాయమా? అని మండిపడుతున్నారు. దుబాయ్ వేదికగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) సమావేశం జరగనున్న నేపథ్యంలో బీసీసీఐ.. ప్రపంచకప్ విజయోత్సవ వేడుకలను నిర్వహించడంలేదని తెలుస్తోంది. ప్రస్తుతానికి ఎలాంటి విజయోత్స వేడుకలు ప్లాన్ చేయలేదని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన సైకియా.. ట్రోఫీ ప్రదానోత్సవ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఐసీసీ సమావేశం నేపథ్యంలో ఆయన సోమవారమే దుబాయ్‌కి వెళ్లారు. ఆయనతో పాటు బీసీసీఐ కీలక అధికారులు కూడా ఐసీసీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఐసీసీ సమావేశంలో బీసీసీఐ.. ఆసియా కప్ ఉదంతాన్ని ప్రస్తావించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఏసీసీ ప్రెసిడెంట్‌గా మోహసిన్ నక్వీ ప్రవర్తించిన తీరుపై తమ గళాన్ని విప్పనుంది. ఇప్పటి వరకు ఆసియా కప్ ట్రోఫీ అందించకపోవడంపై తమ అసంతృప్తి వ్యక్తం చేయనుంది. ఆసియా కప్ ట్రోఫీని నక్వీ చేతుల మీదుగా భారత్ స్వీకరించని సంగతి తెలిసిందే. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఐసీసీని ఇప్పటికే బీసీసీఐ పలుమార్లు కోరింది. ఈ కీలమైన మీటింగ్ కోసమే బీసీసీఐ.. మహిళల విజయోత్స వేడుకలు నిర్వహించలేదని అర్థమవుతుంది. అంతేకాకుండా ఐపీఎల్ 2025 సీజన్ విజేతగా నిలిచిన ఆర్సీబీ విజయోత్సవ వేడుకలు విషాదంగా మారడంతో సెలెబ్రేషన్స్ పట్ల బీసీసీఐ సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. చిన్నస్వామి స్టేడియం ముంగిట జరిగిన తొక్కిసలాటలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మరో 50 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన నేపథ్యంలో విజయోత్సవ వేడుకల విషయంలో బీసీసీఐ కఠినమైన మార్గదర్శకాలను విడుదల చేసింది. అభిమానుల భద్రతను ప్రాధాన్యంగా తీసుకొని వేడుకలను నిర్వహించాలని ఆదేశించింది. విజయోత్స వేడుకలు లేకపోయినా.. దేశ ప్రధాని నరేంద్ర మోదీని భారత మహిళల జట్టు కలిసే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి.



# మహిళల జట్టుకు నెలరోజుల సుదీర్ఘ విరామం

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ.. తొలి ప్రపంచకప్‌ను ముద్దాడింది. 2005, 2017లో తృటిలో చేజారిన కప్‌ను ఈ సారి ఏ తప్పిదం చేయకుండా ఒడిసి పట్టుకుంది. ఫైనల్ ఒత్తిడిని చిరునవ్వుతూ ఛేదిస్తూ తొలిసారి ఫైనల్ చేరిన సౌతాఫ్రికాను మట్టికరిపించింది. 1983 ప్రపంచకప్ విజయం భారత్‌లో క్రికెట్ క్రేజ్‌ను పెంచితే.. అమ్మాయిల తాజా విజయం మగువల క్రికెట్‌కు ఆదరణ పెంచనుంది .ఇప్పటికే భారత మహిళల క్రికెట్ బ్రాండ్ వాల్యూ 25 నుంచి 100 శాతానికి పెరిగింది. నెటిజన్లు కూడా టీమిండియా మహిళల తదుపరి షెడ్యూల్ గురించి ఆరా తీస్తున్నారు. మరో 7 నెలల్లో మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఇంగ్లండ్ వేదికగా జరగనున్న ఈ టోర్నీ కోసం టీమిండియా సన్నదం కానుంది. ప్రపంచకప్ విజయంతో భారత మహిళల జట్టుకు నెలరోజుల సుదీర్ఘ విరామం లభించనుంది. సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో జరిగే మూడు వన్డే, మూడు టీ20ల సిరీస్‌తో హర్మన్‌సేన మైదానంలోకి రీఎంట్రీ ఇవ్వనుంది. డిసెంబర్‌లో ఈ సిరీస్‌లు జరగనున్నాయి. ఆ తర్వాత జనవరి-ఫిబ్రవరి 2026 మధ్య వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)2026 సీజన్ జరగనుంది. ఈ సీజన్‌కు సంబంధించిన వేలం ఈ నెలాఖరులో జరిగే ఛాన్స్ ఉంది. ఆ తర్వాత మూడు టీ20లు, మూడు వన్డేలు, ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం భారత మహిళల జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటన ఫిబ్రవరి 15 నుంచి మార్చి 9వరకు సాగనుంది. మేలో భారత్, ఇంగ్లండ్, న్యూజిలాండ్ మధ్య ట్రై సిరీస్ జరగనుంది. మే 2026లో జరగనున్న ఈ ముక్కోణపు సిరీస్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. జూన్ 12 నంచి జూలై 2026 మధ్య ఇంగ్లండ్ వేదికగా మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్, 2009, 2010, 2018, 2023లో సెమీఫైనల్లో భారత్ వెనుదిరిగింది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026లో పాకిస్థాన్, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియాతో కలిసి భారత్ గ్రూప్-ఏ ఉంది. ఈ మెగా టోర్నీ ముగిసిన తర్వాత ఆతిథ్య ఇంగ్లండ్‌తో ఐకానిక్ లార్డ్స్ మైదానం వేదికగా భారత్ ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. వచ్చే ఏడాది మహిళల ఆసియా కప్ కూడా జరగనుంది. కానీ ఇంకా షెడ్యూల్ ఖరారు చేయలేదు.

**సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో జరిగే మూడు వన్డేలు మూడు టీ20ల సిరీస్‌తో మైదానంలోకి రీఎంట్రీ**

# జైస్వాల్ మెరుపు సెంచరీ పలు రికార్డులు నమోదు



భారత యువ క్రికెట్ సంచలనం యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో సెంచరీ సాధించాడు. ప్రస్తుతం రాజస్థాన్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై తరఫున ఆడుతున్న జైస్వాల్, రెండో ఇన్నింగ్స్‌లో మెరుపు సెంచరీతో జట్టును కష్టాల నుంచి గట్టెక్కించాడు. ఈ సెంచరీతో అతను తన అద్భుతమైన టచ్‌ను ప్రదర్శించడమే కాక, గత 45 ఏళ్లలో టెస్ట్ క్రికెట్‌లో అత్యుత్తమ సగటు కలిగిన ఓపెనర్లలో నెంబర్ 1 స్థానంలో ఎందుకు ఉన్నాడో మరోసారి నిరూపించాడు. రాజస్థాన్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై జట్టు తరఫున ఆడుతున్న యశస్వి జైస్వాల్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. జైస్వాల్ కేవలం 120 బంతుల్లోనే 11 బౌండరీల సహాయంతో ఈ సెంచరీని పూర్తి చేశాడు. ఈ సెంచరీతో రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్‌లో తీసుకున్న భారీ ఆధిక్యం (300ం రన్స్) ఒత్తిడి నుంచి ముంబై జట్టును గట్టెక్కించాడు. ఇది అతని ఫస్ట్ క్లాస్ క్రికెట్ కెరీర్‌లో 17వ సెంచరీ కావడం విశేషం. అంతేకాక, రెడ్ బాల్ క్రికెట్ ఆడిన గత నాలుగు ఇన్నింగ్స్‌లలో అతను రెండు సెంచరీలు, మూడు యాభైకి పైగా స్కోర్‌లు చేశాడు. ఈ సెంచరీతో యశస్వి జైస్వాల్ కేవలం దేశీయ క్రికెట్‌లో మాత్రమే కాక, అంతర్జాతీయ స్థాయిలో కూడా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కనీసం 2,000 టెస్ట్ పరుగులు చేసిన ఓపెనర్లలో, జైస్వాల్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. అతను 1980 నుంచి ఇప్పటివరకు ఉన్న ఓపెనర్లలో అత్యుత్తమ సగటు కలిగిన బ్యాటర్‌గా నిలిచాడు. యశస్వి జైస్వాల్ సగటు 52.60గా ఉంది. ఈ విషయంలో అతను ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్‌ను వెనక్కి నెట్టాడు, హేడెన్ సగటు 50.73 గా ఉంది. ఈ గణాంకాలు టెస్ట్ క్రికెట్‌లో అతని అద్భుతమైన స్థిరత్వాన్ని తెలియజేస్తాయి. రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్ భారీ ఆధిక్యం కారణంగా, ముంబై జట్టు రెండో ఇన్నింగ్స్‌లో కష్టాల్లో ఉండే అవకాశం ఉంది. ఈ సమయంలో జైస్వాల్ ఇన్నింగ్స్ జట్టుకు చాలా అవసరం. యశస్వి జైస్వాల్, ముషీర్ ఖాన్ జోడి మొదటి వికెట్‌కు ఏకంగా 149 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, ముంబైకి పటిష్టమైన పునాదిని వేశారు. ముషీర్ ఖాన్ 63 పరుగులు చేసి ఔటైనా, జైస్వాల్ క్రీజులో నిలకడగా ఉండి తన సెంచరీ పూర్తి చేశాడు. అతని ఈ అసాధారణ ఇన్నింగ్స్ ముంబైని సురక్షితమైన స్థితికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది.

# మరో ఆసక్తికర పోరుకు భారత జట్టు సిద్ధం!?



ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-1తో సమంగా నిలిచిన భారత జట్టు మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గురువారం గోల్డ్ కోస్ట్ వేదికగా జరిగే నాలుగో టీ20లో ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మూడో టీ20లో అద్వితీయమైన ప్రదర్శనతో ఐదు వికెట్ల తేడాతో గెలుపొందిందిన భారత్.. అదే జోరును నాలుగో టీ20లోనూ కొనసాగించాలనుకుంటుంది. మరోవైపు ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలని ఆసీస్ భావిస్తోంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మూడో టీ20లో టీమిండియా మూడు మార్పులు చేయడం జట్టుకు కలిసొచ్చింది. కాంబినేషన్ సెట్ అయ్యిందని మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. దాంతో నాలుగో టీ20లో ఎలాంటి మార్పులు చేయకుండా భారత్ బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి.

ఉత్తేజిత దినపత్రిక




## సుకన్య సమృద్ధి ఖాతా ఫ్రీజ్ అయిందా? ఇలా యాక్టివేట్ చేసుకోండి!

పాప పేరుపై సుకన్య సమృద్ధి యోజనలో ఇన్వెస్ట్ చేస్తూ మధ్యలో ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో విఫలమయ్యారా? మీ సుకన్య సమృద్ధి యోజన ఖాతా ఫ్రీజ్ అయిందా? అయితే జరిగేది ఇదే. మళ్లీ ఎలా యాక్టివేట్ చేసుకోవాలో తెలుసా? సింపుల్ ప్రాసెస్.. తెలుసుకోండి.

ఆడ పిల్లల భవిష్యత్తు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన తీసుకొచ్చింది. 10 ఏళ్ల లోపు ఆడ పిల్లల పేరుపై పెట్టుబడి పెట్టవచ్చు. వారి ఉన్నత చదువులు, పెళ్లి ఖర్చులకు ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునే అవకాశం ఉంటుంది. నెల నెలా చిన్న మొత్తంలో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ స్కీమ్‌లో వడ్డీ రేటు 8 శాతం మేర అందిస్తోంది కేంద్ర ప్రభుత్వం. చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఇచ్చే వడ్డీ కన్నా ఇది ఎక్కువే. ప్రతి ఏటా కంపౌండింగ్ ప్రయోజనం ఇందులో ఉంటుంది. ఇందులో ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80సీ ప్రకారం పన్ను రాయితీ సైతం పొందవచ్చు. ఇది దీర్ఘకాలిక పెట్టుబడి పథకం సాధారణంగా ఇది 21 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ కలిగి ఉంటుంది. ఏడాది రూ.250 నుంచి రూ. 1.5 లక్షల వరకు ఇందులో ఇన్వెస్ట్ చేయవచ్చు. పోస్టాఫీసులు, బ్యాంకుల్లో ఈ ఖాతా తెరవచ్చు.

అయితే, చాలా మంది సుకన్య సమృద్ధి యోజన ఖాతా తీసుకుని కొన్ని నెలలు రెగ్యులర్‌గా పేమెంట్స్ చేసినా.. ఆ తర్వాత వివిధ కారణాలతో పేమెంట్స్ చేయడంలో విఫలమవుతున్నారు. ఇలా ఇన్‌స్టాల్‌మెంట్ పేమెంట్స్ చేయడంలో విఫలమైతే ఆ ఖాతా ఫ్రీజ్ అవుతుంది. అంటే మీ ఖాతా ఇన్‌యాక్టివ్ అవుతుంది. ఇలా అంకౌంట్ ఫ్రీజ్ అయితే ఏం జరుగుతుంది? ఎలా యాక్టివేట్ చేసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

యాక్టివేట్ చేసుకోండిలా.. మీ అకౌంట్ ఉన్న పోస్టాఫీసు లేదా బ్యాంక్ బ్రాంచుకు వెళ్లాలి. ఖాతాదారుల పేరు, అకౌంట్ నంబర్, ఎందుకు ఖాతా ఫ్రీజ్ అయ్యింది అనే కారణాలు తెలుపుతూ రాతపూర్వకంగా తమ ఖాతాను యాక్టివేట్ చేయాలంటూ వినతి పత్రం అందజేయాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించాలి. మీ ఖాతా ఎన్ని సంవత్సరాలు ఫ్రీజ్ అయితే అన్ని ఏళ్లకు రూ.50 చొప్పున పెనాల్టి చెల్లించాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించినట్లయితే అధికారులు వాటిని పరిశీలించి మీ ఖాతాను తిరిగి యాక్టివేట్ చేస్తారు. ఆ తర్వాత మీరు మళ్లీ రెగ్యులర్‌గా డిపాజిట్ చేసుకుని బెనిఫిట్స్ పొందవచ్చు. సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ అనేది తిరిగి యాక్టివేట్ చేసుకోవాలంటే ఖాతా ఫ్రీజ్ అయ్యి మూడేళ్లలోపు ఉండాలి. మూడేళ్ల నిర్దేశిత పీరియడ్ దాటినట్లయితే రివైవల్ చేసే అర్హతను కోల్పోతారు. ఇన్‌యా క్టివ్‌గా మారిన ఆరు నెలల లోపు ఖాతాను పునరుద్ధరించడంలో విఫలమైతే, మిగిలిన బ్యాలె న్స్ ప్రభుత్వా నికి బదిలీ చేయబడుతుంది.



## విప్రో బాటలోనే మరో ఐటీ దిగ్గజం షాకింగ్ నిర్ణయం..

భారత దిగ్గజ ఐటీ కంపెనీలు ఇటీవలి కాలంలో షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటున్నాయి. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో.. దీనిని తగ్గించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఇందులో భాగంగానే కొద్దిరోజుల కిందట భారత ప్రముఖ ఐటీ కంపెనీ విప్రో కీలక నిర్ణయం తీసుకోగా.. ఇప్పుడు అదే బాటలో పయనించింది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్. ఇంతకీ ఏం నిర్ణయం తీసుకుందంటే? దేశంలోని మూడో అతిపెద్ద ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కఠిన నిర్ణయం తీసుకుంది. బెంగళూరులోని తన కార్యాలయం ఆస్తుల్ని విక్రయించేందుకు సిద్ధమైంది.



అనవసర ఖర్చుల మదింపులో భాగంగానే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. నాన్- కోర్ రియల్ ఎస్టేట్ ఎస్టేట్ అసెట్స్ మానిటైజే చేసేందుకు, కార్యకలాపాల్ని క్రమబద్ధీకరించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఈ వ్యవహారం గురించి తెలిసిన వ్యక్తులు చెప్పారు. కొద్ది రోజుల కిందట దిగ్గజ ఐటీ సంస్థ విప్రో కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకున్న సంగతి తెలిసిందే.

విప్రో.. హైదరాబాద్, బెంగళూరులోని తన రెండు ఆఫీసులకు చెందిన ఆస్తుల్ని విక్రయించాలని చూస్తోంది. ఈ ఆస్తుల విక్రయంతో వచ్చిన నగదును కార్యకలాపాల స్థిరీకరణ కోసం వినియోగించాలని భావిస్తున్నట్లు ఆంగ్ల పత్రికలు పేర్కొన్నాయి. హైబ్రిడ్ వర్క్ మోడ్‌తో.. ఆఫీసుల అవసరం తగ్గినందునే.. వేర్వేరు నగరాల్లోని కార్యకలాపాల్ని స్థిరీకరించడం కోసం ఇలా చేస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లోని 14 ఎకరాల స్థలం, బెంగళూరులోని 25 ఎకరాల స్థలం విక్రయిస్తున్నట్లు సమాచారం.

ఇప్పుడు హెచ్‌సీఎల్ టెక్ కంపెనీ.. బెంగళూరు జిగానీ పారిశ్రామిక ప్రాంతంలో 27 ఎకరాల మేర విస్తరించి ఉన్న స్పెషల్ ఎకనామిక్ జోన్ క్యాంపస్ విక్రయించాలని చూస్తోంది. ఈ మొత్తం ప్రాంతం విస్తీర్ణం 1.6 మిలియన్ చదరపు అడుగులు. ఇక ఈ ప్రాపర్టీ విలువ రూ. 550 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. రోషిణీ నాడార్ నేతృత్వంలోని టెక్ వేగంగా అభివృద్ధి చెందటమే కాకుండా.. కొత్త రంగాల్లోకి కూడా ప్రవేశించాలని చూస్తోంది. కర్ణాటకలో సెమీకండక్టర్ చిప్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీని కోసం 400 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టనున్నట్లు సమాచారం. ఇంకా గతేడాది హార్డ్‌వేర్ వ్యాపారం నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కిందటి ఏడాది చెన్నైలో 6.5 ఎకరాల భూమిని కూడా కొనుగోలు చేసింది.

## భారీగా పెరిగిన ఇళ్ల ధరలు..

రియల్ ఎస్టేట్ సెగ్మెంట్‌లో హైదరాబాద్ మహానగరం దూసుకెళ్తోంది. దిగ్గజ మెట్రో నగరాలతో పోటీపడుతుండటమే కాదు.. వాటికి మించిన డిమాండ్ ఇక్కడ ఉండటం గమనార్హం. ఇక ఇళ్ల ధరల విషయానికి వస్తే లో హైదరాబాద్‌లోనే రేట్లు భారీగా పెరగడం విశేషం. ముంబై, బెంగళూరు వంటివి కూడా మన వెనుకే ఉన్నాయి.

భారత్‌లో ప్రస్తుతం ఇళ్లకు డిమాండ్ బలంగా కొనసాగుతోంది. ఇది ధరలకు మద్దతిస్తోంది. అంటే ఇళ్ల ధరలు పెరుగుకుంటూ పోతూనే ఉన్నాయి. ఇక్కడ విశేషం ఏంటంటే.. హైదరాబాద్ నగరంలోనే ఇతర సిటీలతో పోలిస్తే ధరలు ఎక్కువగా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో చూసుకుంటే గనుక దేశంలోని 8 ప్రధాన నగరాల్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో.. ఇళ్ల ధరలు 10 శాతం మేర పెరిగాయి. ఈ మేరకు క్రెడాయ్, కొలియర్స్, లియాసెస్ ఫొరాస్ జాయింట్ రిపోర్ట్‌లో వెల్లడైంది. అయితే ఇతర ప్రధాన నగరాలతో చూస్తే భాగ్యనగరంలోనే రేట్లు ఎక్కువగా పెరగడం గమనార్హం.



అన్నింట్లో చూసుకుంటే గనుక హైదరాబాద్ మార్కెట్లోనే కిందటేడాది ఇదే సమయంతో పోలిస్తే 19 శాతం ధరలు పెరిగాయి. ఇక్కడ ఇప్పుడు చదరపు అడుగుకు రూ. 11,040 పలుకుతుండటం విశేషం. ఇదే బెంగళూరులో చూసుకుంటే 18 శాతం మేర పెరిగాయి. ఇక్కడ ప్రస్తుతం చదరపు అడుగు ధర రూ. 9471గా ఉంది. పుణెలో జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో 12 శాతం పెరిగిన ఇళ్ల ధరలు.. చదరపు అడుగుకు రూ. 9014గా ఉంది. అహ్మదాబాద్‌లో 9 శాతం పెరిగింది. చదరపు అడుగు ధర రూ. 6613 కు చేరింది. ఇక చెన్నైలో 7 శాతం మేర ధరలు పెరిగి ప్రస్తుతం ఇక్కడ చదరపు అడుగు రేటు రూ. 7712 వద్ద ఉంది. దిల్లీ ప్రాంతంలో 12 శాతం ధరలు పెరగ్గా చదరపు అడుగుకు రూ. 8655 పలుకుతోంది. కోల్‌కతాలో ఇళ్ల ధరలు 12 శాతం ఎగబాకి రూ. 7406 వద్ద కొనసాగుతోంది. ముంబయి మెట్రో పాలిటన్ రీజియన్‌లో కేవలం ఒక శాతం మాత్రమే ఇళ్ల ధరలు పెరిగాయి. అయినప్పటికీ ఇక్కడ చదరపు అడుగు ధర ఏకంగా రూ. 19,585 వద్ద ఉండటం గమనార్హం. '2023లో ఇళ్ల కొనుగోలుదారుల్లో సానుకూల సెంటిమెంట్ ఉంది. దీంతో హౌసింగ్ రిజిస్ట్రేషన్లు పెరిగిన నేపథ్యంలో.. పరోక్షంగా ఇళ్ల ధరలు పెరిగేందుకు దారితీసింది.' అని క్రెడాయ్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ చెప్పుకొచ్చారు. భారత్‌లోని 8 ప్రధాన పట్టణాల్లో ఇళ్ల ధరలు 10 శాతం పెరగడం.. పోటీతో కూడిన అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌ను ప్రతిఫలిస్తోందని కొలియర్స్ ఇండియా సీఈఓ బాదల్ యాగ్నిక్ చెప్పారు.

## ఐసీఐసీఐ బ్యాంక్ కీలక ప్రకటన..

ప్రైవేట్ రంగానికి చెందిన రెండో అతిపెద్ద బ్యాంక్.. ఐసీఐసీఐ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. రూపే క్రెడిట్ కార్డుల్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నట్లు ప్రకటించింది. డిసెంబర్ 1 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో డిజిటల్ పేమెంట్స్ ఎక్కువైన సంగతి తెలిసిందే. ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ యాప్స్ వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే గతంలో ఈ యూపీఐ యాప్స్‌కు బ్యాంక్ అకౌంట్లు మాత్రమే యాడ్ చేసుకునేందుకు వెసులుబాటు ఉండేది. ఇప్పుడు క్రెడిట్ కార్డులు కూడా లింక్ చేసుకునే ఆప్షన్ వచ్చింది. ఇప్పటికే కొన్ని బ్యాంకులు.. ఆయా అప్లికేషన్లకు తమ క్రెడిట్ కార్డుల్ని లింక్ చేసేందుకు అనుమతి ఇవ్వగా.. ఇప్పుడు మరో దిగ్గజ బ్యాంక్ ఐసీఐసీఐ కూడా అదే బాటలో పయనించింది. తమ కస్టమర్లకు డిజిటల్ పేమెంట్స్‌ను మరింత చేరువ చేసే ఉద్దేశంతో.. తన రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నామని స్పష్టం చేసింది.



ఈ ఇంటిగ్రేషన్.. ఐసీఐసీఐ బ్యాంకు కస్టమర్లకు తమ రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు అనుసంధానం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ఇకపై కస్టమర్లు.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా ఆయా క్రెడిట్ కార్డులతో యూపీఐ చెల్లింపులు చేసేందుకు వీలు ఉంటుంది. ఈ రూపే కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు లింక్ చేయడం ద్వారా.. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసినా.. భోజనం చేసినా, వాహనాలకు ఇంధనం కొట్టించినా లేదా బిల్స్ చెల్లించినా.. ఐసీఐసీఐ బ్యాంక్ రూపే క్రెడిట్ కార్డ్ హోల్డర్లు ఇప్పుడు యూపీఐ ట్రాన్సాక్షన్ల సౌలభ్యం, సెక్యూరిటీని ఆస్వాదించవచ్చు. దీనికి అదనంగా వినియోగదారులు.. ఆఫ్‌లైన్‌లో పాయింట్ ఆఫ్ సేల్ మెషీన్లలో కూడా సులభంగానే పేమెంట్స్ చేయొచ్చు. ఇకపై ఈ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ ద్వారా లావాదేవీలు చేసే వినియోగదారులు.. వారి ఖర్చులపై రివార్డు పాయింట్లను పొందొచ్చు. పలు ట్రాన్సాక్షన్లకు రూపే క్రెడిట్ కార్డుల్ని ఉపయోగించే కస్టమర్లకు ఇది అడిషనల్ బెనిఫిట్‌గా మారుతుంది. రివార్డ్ పాయింట్లను పలు ప్రయోజనాల కోసం రిడీమ్ చేసుకోవచ్చు.



## 17 నుంచి 593కు పెరిగిన షేరు..

మీరు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? దీర్ఘకాలం పాటు హోల్డ్ చేస్తున్నారా? షార్ట్ టర్మ్‌లోనే మంచి లాభాలు ఆశిస్తున్నారా? చాలా వరకు పెట్టుబడులు పెట్టి ఓపికతో ఎదురుచూస్తే దీర్ఘకాలంలో అదిరిపోయే రిటర్న్స్ ఇచ్చే స్టాక్స్ చాలానే ఉంటాయి. అయితే కొన్ని స్టాక్స్ షార్ట్ టర్మ్‌లో అద్భుతమైన లాభాలు అందిస్తాయి. కానీ మనం ఇప్పుడు మాట్లాడుకోబోయే స్టాక్ మాత్రం షార్ట్ టర్మ్‌లో అదే విధంగా లాంగ్ టర్మ్‌లో ఇన్వెస్టర్లకు మంచి లాభాలు అందించడం విశేషం. 6 నెలల్లోనూ వందల శాతం మేర స్టాక్ పెరిగింది. అయితే మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకుంటే మంచిది. అప్పుడే పెద్దగా రిస్క్ లేకుండా లాభాలు ఆశించవచ్చు.

ఆ స్టాక్ పేరే జై బాలాజీ ఇండస్ట్రీస్ లిమిటెడ్. ఈ స్టాక్‌లో ఐదేళ్ల కిందట రూ. 50 వేలు ఇన్వెస్ట్ చేసినా.. ఇప్పుడు వారి సంపద రూ.18 లక్షలు కావడం విశేషం. అదే లక్ష పెట్టుబడి పెట్టినోళ్లకు రూ. 36 లక్షలొచ్చాయి. జై బాలాజీ ఇండస్ట్రీస్ 1999లో ప్రారంభమైంది. 2023, సెప్టెంబర్ వరకు అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. ఈ స్టీల్ స్పాంజ్ ఐరన్ బిజినెస్ కంపెనీలో ప్రమోటర్ల వాటా 60 శాతానికిపైగా ఉంది. %ఖీ××% వాటా 0.76 శాతం కాగా.. పబ్లిక్ హోల్డింగ్స్ 17.46 శాతంగా ఉంది. ఈ జై బాలాజీ కంపెనీ మార్కెట్ విలువ రూ. 9.65 వేల కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 641.90 కాగా.. కనిష్ట విలువ రూ. 39.05. ఇక శుక్రవారం సెషన్ ముగిసే సరికి ప్రస్తుతం రూ. 593 వద్ద ఉంది. ఈ స్టాక్ షార్ట్ టర్మ్‌లో అలాగే లాంగ్ టర్మ్‌లో ఎలాంటి రిటర్న్స్ ఇచ్చిందో ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రస్తుతం కాస్త ఒడుదొడుకుల్లో ట్రేడవుతున్న ఈ స్టాక్ గత 6 నెలల కాలంలో ఏకంగా 630 శాతం పెరిగింది. అంటే 6 నెలల కిందట మే నెలలో ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెడితే ఇప్పుడు వారి సంపద రూ. 7.30 లక్షలకు చేరింది. ఇక ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూస్తే దాదాపు 1000 శాతం పెరిగింది. ఈ సంవత్సరం ఆరంభంలో ఇందులో రూ. లక్ష పెట్టుబడి పెట్టినోళ్లకు రూ. 10 లక్షలకుపైగా లాభం వచ్చింది. ఏడాది వ్యవధిలో 1350 శాతం పెరిగింది. లక్షను రూ. 15 లక్షలు చేసిందన్నమాట. షార్ట్ టర్మ్‌లో కాదు.. లాంగ్ టర్మ్‌లో అంటే గత ఐదేళ్లలో మైండ్ బ్లోయింగ్ రిటర్న్స్ అందించింది. ఈ క్రమంలో 3388 శాతం పెరిగింది. ఈ లెక్కన ఐదేళ్ల కింద లక్ష పెట్టుబడితో ఈ షేర్లు కొన్నవారు అలాగే హోల్డ్ చేసినట్లయితే ఇప్పుడు వారి చేతికి రూ. 35 లక్షలు రావడం విశేషం. రానున్న రోజుల్లోనూ ఈ స్టాక్ పుంజుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు.

కొత్త సంవత్సరానికి ముందు, ఏడాది చివర్లో మంచి మంచి ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఇంకా కొనాలంటే ఇప్పుడే కొనుగోలు చేయడం బెటర్ అని చెబుతున్నారు. వచ్చే సంవత్సరం జనవరి నుంచి కార్ల ధరలు పెరగనున్నట్లు ఇప్పటికే కొన్ని కంపెనీలు ప్రకటించాయి. అవేంటో చూడండి. దిగ్గజ కార్ మేకర్, దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ కీలక ప్రకటన చేసింది. 2024 జనవరి నుంచి కార్ల ధరల్ని పెంచనున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు ఫైలింగ్‌లో వెల్లడించింది. పెరిగిన ఒత్తిడి సహా ద్రవ్యోల్బణం, నిర్వహణ వ్యయాలు పెరుగుతున్న కారణంగా కార్ల రేట్లను పెంచాల్సి వస్తుందని స్పష్టం చేసింది. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుండటం సహా ముడి సరకు ధరలు కూడా పెరగడంతో కార్ల ధరల్ని పెంచుతున్నట్లు తెలిపింది మారుతీ సుజుకీ. ఈ ధరల పెంపు జనవరి నుంచి వర్తిస్తుందని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. అయితే ఎంత శాతం పెంచుతుందో మాత్రం ప్రకటించలేదు. మోడళ్లను బట్టి ఈ ధరల పెంపు ఉంటుందని తెలిపింది మారుతీ సుజుకీ. రూ. 3.54 లక్షల నుంచి రూ. 28.42 లక్షల ధరల శ్రేణిలో ఆల్టో నుంచి ఇన్‌విక్టో వరకు వివిధ మోడళ్లను విక్రయిస్తోంది మారుతీ సుజుకీ. ఈ కంపెనీ చివరిసారిగా ఈ ఏడాది ఏప్రిల్‌లో తన అన్ని రకాల కార్ మోడళ్ల ధరల్ని పెంచింది.

## మీరు కారు కొనాలనుకుంటున్నారా?




దీని గురించి జనవరిలో ప్రకటన చేసింది. ఇది 1.1 శాతం మేర పెరిగిందని చెప్పుకొచ్చింది. ఇక మారుతీ సుజుకీ విక్రయాలు ఇటీవలి కాలంలో అక్టోబర్ నెలలో భారీగా పెరిగాయి. ఒక నెలలో అత్యధికంగా 1,99,217 యూనిట్లను ఆ నెలలో అమ్మడం రికార్డు. అంతకుముందు ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 19 శాతం ఎక్కువ.

ఈ కార్ మేకర్ బాటలోనే మరో దిగ్గజ కంపెనీ కూడా కీలక ప్రకటన చేసింది. జర్మనీకి చెందిన విలాసవంతమైన కార్ల తయారీ కంపెనీ ఆడి ఇండియా.. తమ వాహనాల ధరల్ని 2 శాతం మేర పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. ఈ కొత్త ధరలు జనవరి 1 నుంచే అమల్లోకి వస్తున్నట్లు పేర్కొంది. నిర్వహణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. సంస్థతో పాటే తమ డీలర్ల మనుగడ కోసం ఈ ధరల పెంపు తప్పట్లేదని ఆడీ ఇండియా అధిపతి బల్బీర్ సింగ్ ధిల్లాన్ వెల్లడించారు. ఈ ధరల పెంపు ప్రభావం కస్టమర్లపై వీలై నంత తక్కువగా ఉండేలా చూస్తామని అన్నారు. వీటి ధరల శ్రేణి రూ. 42.77 లక్షల నుంచి రూ. 2.22 కోట్ల మధ్యలో ఉంది.

## క్రెడిట్ కార్డు వాడుతున్నారా?



ప్రస్తుతం క్రెడిట్ కార్డు వాడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. బ్యాంకులు ఈజీగా జారీ చేస్తుండడంతో చాలా మంది వినియోగిస్తున్నారు. అయితే, ఆద మరిస్తే నష్టపోవాల్సి వస్తుంది. క్రెడిట్ కార్డు వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే. కచ్చితంగా తెలుసుకోండి.

క్రెడిట్ కార్డులు వినియోగం అనేది చాలా పెరిగింది. డెబిట్ కార్డుల కన్నా క్రెడిట్ కార్డుల ట్రాన్సాక్షన్లే ఎక్కువగా నమోదవుతున్నాయి. గత అక్టోబర్‌లో రికార్డు స్థాయికి చేరినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. బ్యాంకులు ఈజీగా కార్డులను జారీ చేస్తున్నాయి. వివిధ ఆఫర్లు అందిస్తుండడంతో చాలా మంది తీసుకుంటున్నారు. అయితే వినియోగదారులు కార్డులను నిర్వహించడంలో కొన్ని తెలియని తప్పులు చేయొచ్చు. అందువల్ల క్రెడిట్ కార్డుల వాడకంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

పిన్ నంబర్: మీ క్రెడిట్ కార్డును పిన్ నంబర్‌తో సహా వేరే వారికి ఇస్తే, వారు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో కార్డు పరిమితి మేరకు ఎంతైనా కొనుగోలు చేయవచ్చు. ఏటీఎంలో డబ్బులు విత్ డ్రా చేయవచ్చు. అలాగే, దుకాణాలు, రెస్టారెంట్లలో ట్రాన్సాక్షన్లు చేసినప్పుడు కార్డు పిన్ నంబర్ మీరే ఎంటర్ చేయాలి. పిన్ నంబర్ ఎవ్వరికి చెప్పకూడదు. దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంటుంది. పాస్‌వర్డ్: ఆన్‌లైన్ లాగిన్ వివరాలు, పాస్‌వర్డులు, సీవీవీ నంబర్ వంటి సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి. ఈ డేటా బయటి వారికి తెలిస్తే కార్డు దుర్వినియోగం కావచ్చు. ఆన్‌లైన్ చెల్లింపుల కోసం పబ్లిక్ నెట్‌వర్క్‌ను ఉపయోగించొద్దు. ప్రతి 3 నుంచి 6 నెలలకు మీ క్రెడిట్ కార్డు పిన్, ఆన్‌లైన్ లాగిన్ పాస్ వర్డ్‌ను మార్చేయాలి. రోజువారీ క్రెడిట్ లిమిట్: చాలా క్రెడిట్ కార్డు సంస్థలు తమ యాప్ లేదా ఆన్‌లైన్ ప్లాట్ ఫాం ద్వారా క్రెడిట్ కార్డుపై ట్రాన్సాక్షన్ లిమిట్ నిర్ణయించుకునే అవకాశాన్ని ఇస్తాయి. దేశీయ, విదేశీ ట్రాన్సాక్షన్లను నియంత్రించడం, రోజువారీ గరిష్ఠ వ్యయ పరిమితిని సెట్ చేసుకోవడం లాంటివి చేయవచ్చు. అవసరం మేరకు మాత్రమే లిమిట్ సెట్ చేసుకుంటే జరగబోయే నష్టాన్ని కొంత వరకు నివారించుకోవచ్చు.

క్రెడిట్ స్కోరు, స్టేట్‌మెంట్ తనిఖీ: మీ క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్, క్రెడిట్ స్కోరును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. వాటిలో తప్పులుంటే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. కార్డు ద్వారా రుణాలు తీసుకున్నవారు అన్ని ఈఎంఐలు చెల్లించేస్తే, క్లియరెన్స్ సర్టిఫికేట్ తీసుకోవాలి. భవిష్యత్తులో ఇది ఉపయోగపడుతుంది. కార్డు సమాచారం: బ్యాంకు అధికారిగా లేదా కస్టమర్ కేర్ పేరుతో ఎవరైనా మీకు కాల్ చేసినప్పటికీ కార్డు వివరాలు తెలియజేయకూడదు. అవసరమైతే మీరే నేరుగా కస్టమర్ కేర్‌కు కాల్ చేయాలి. కార్డు బ్లాక్: మీ కార్డుపై మోసపూరిత ట్రాన్సాక్షన్లు జరిగితే, మీ కార్డు జారీ సంస్థను సంప్రదించి కార్డును వెంటనే బ్లాక్ చేయించాలి. మొబైల్ యాప్ లేదా ఆన్‌లైన్ ప్లాట్ ఫాం ద్వారా కూడా ఆ పని చేయొచ్చు.

## ఏఐతో ఉద్యోగాలు పోతాయా?

ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ ఎంతటి ఆందోళనలు సృష్టించిందో తెలిసిందే. ఇది వచ్చిన మొదట్లో సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచింది. ఇక పలు రంగాలకు చెందిన ఉద్యోగాలు పోతాయని కూడా వాదన వినిపించింది. అయితే.. ఈ కృత్రిమ మేధతో ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందన్న ఆందోళనల నడుమ.. స్పెయిన్‌కు చెందిన ఒక మోడల్ ఏజెన్సీ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసింది. ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. ఉద్యోగాలు పోతాయనే భయాలు చాలా మందిలో ఉన్నాయి. టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల బాస్ ఎలాన్ మస్క్ వంటి టెక్ దిగ్గజాలు కూడా ఏఐతో మానవాళికి ముప్పు పొంచి ఉందని ఎప్పటి నుంచో హెచ్చరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కంపెనీ సీఈఓగా.. న్యూస్



రీడర్‌గా.. ఈ కృత్రిమ మేధను చాలా సంస్థలు ప్రయోగాత్మకంగా పరిశీలించాయి కూడా. ఇప్పుడు స్పెయిన్‌కు చెందిన ది క్లూలెస్ అనే %ూ×% మోడల్ ఏజెన్సీకి చెందిన రూబెన్ క్రూజ్ అనే ఒక వ్యక్తి ఐతానా లోపెజ్ అనే ఒక ఏఐ మోడల్‌ను రూపొందించారు. ఈ మోడల్ ఇప్పుడు పలు ఉత్పత్తులకు ప్రచారం చేస్తూ నెలకు దాదాపు రూ. 3 లక్షల నుంచి రూ. 9 లక్షల వరకు సంపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ మోడల్ గురించి రూబెన్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం మోడల్స్, ఇన్‌ఫ్లూయెన్సర్లతో యాడ్స్ రూపొందించేందుకు భారీగా ఖర్చు అవుతుంది. దీనితో పాటు వారితో వచ్చే క్రియేటివ్ సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఈ సమస్యలకు పరిష్కారంగానే ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేశాం. అయితే ఈ మోడల్ మాకు ఆదాయం కూడా తెచ్చిపెడుతోంది. మా ప్రకటనల్లో ఈ ఐతానాను చూసి.. చాలా మంది తమ ప్రొడక్ట్స్ ప్రచారం కోసం ఉపయోగించుకుంటున్నారు. ఇంకా.. తాము చెప్పినట్లుగానే పనిచేస్తుండటంతో ఐతానాకు కూడా డిమాండ్ పెరుగుతోంది' అని చెప్పారు.

ఇక ఈ మోడల్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.24 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. చూసేందుకు అచ్చం యువతిలానే ఉండటంతో.. ఏఐ మోడల్ అని తెలియని చాలా మంది మాత్రం తమతో డేట్‌కు రావాలని ఇన్‌స్టాగ్రామ్‌లో మెసెజ్స్ పెడుతున్నారని తెలిపారు రూపెజ్. ఐతానా చేయాల్సిన యాడ్స్, ఫొటో షూట్స్‌కు సంబంధించి క్లూలెస్ టీమ్ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తుంది. దీని ఆధారంగా.. ఐతానా తన పని పూర్తి చేస్తుంది. ఇంకా.. ఐతానా వంటి మోడల్స్ భవిష్యత్తులో మరిన్ని వస్తే.. సెలబ్రిటీలు, మోడళ్లు, ఇన్‌ఫ్యూయెన్సర్ల ఆదాయానికి గండి కొట్టే ప్రమాదం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# బాదం ఎక్కువగా తింటున్నారా..?





డ్రైఫ్రూట్స్‌లో బాదం గురించి స్పెషల్‌గా చెప్పనవసరం లేదు. దీనిలో పోషకాలు అధికంగా ఉంటాయి. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, ఒమేగా-3, 6 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.

బాదంలోని విటమిన్ ఇ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. చర్మంలోని కొల్లాజెన్‌ను రక్షించి చర్మం ఎక్కువ కాలంపాటు యవ్వనంగా ఉండేలా చేస్తుంది. వీటిని రోజూ తింటే.. క్యాన్సర్, అల్జీమర్స్ లాంటి భయానక వ్యాధులనూ నిరోధిస్తుంది. బ్లడ్ షుగర్ స్థాయిని నియంత్రిస్తుంది. అయితే, చాలామంది బాదం ఆరోగ్యానికి మంచిదనే ఉద్దేశంతో అతిగా తింటుంటారు. బాదం లిమిట్‌కు మించి తింటే.. అనేక దుష్ప్రభావాలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జీర్ణ సమస్యలు ఎదురవుతాయ్.. బాదం పప్పులు అతిగా తింటే.. కడుబు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయి. బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. శరీరం ఫైబర్ ఎక్కువగా తీసుకోలేదు. మీ ఫైబర్ ఎక్కువగా తీసుకుంటుంటే.. నీళ్లు ఎక్కువగా తాగేలా చూసుకోండి. అయితే, బాదం అతిగా తినడం కూడా నివారించండి.

విటమిన్ ఇ మితిమీరిపోతుంది.. 100 గ్రాముల బాదంపప్పులో మీరు బాదం అతిగా తీసుకుంటుంటే.. మీ శరీరానికి ఎంత విటమిన్ ఇ అందుతుందో అర్థం చేసుకోండి. శరీరంలో విటమిన్ ఇ స్థాయిలు ఎక్కువైతే.. అతిసారం, బలహీనత, అస్పష్టమైన దృష్టి వంటి సమస్యలు ఎదురవుతాయి.

బరువు పెరుగుతారు.. బాదంపప్పులో ఫ్యాట్ కంటెంట్, క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. సుమారు 100 గ్రాముల బాదంపప్పు మీకు 50 గ్రాముల కొవ్వును అందిస్తుంది, అయితే ఇందులో ఎక్కువ భాగం మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి, ఇవి గుండెకు ఆరోగ్యకరం. కానీ మీకు శారీరక శ్రమ తక్కువగా ఉంటే.. శరీర కొవ్వు పేరుకుపోతుంది.

కిడ్నీలో రాళ్ల ముప్పు పెరుగుతుంది.. బాదం అతిగా తీసుకుంటే.. కిడ్నీలో రాళ్ల ముప్పు పెరుగుతుంది. శరీరంలో కాల్షియం ఆక్సలేట్‌లు ఎక్కువగా ఉండి, స్రవించనప్పుడు కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. బాదంపప్పులో ఆక్సలేట్‌లు పుష్కలంగా ఉంటాయి. కిడ్నీ సమస్యలు ఉన్నవారు, మీ కుటుంబ సభ్యుల్లో కిడ్నీ స్టోన్స్ సమస్య ఉంటే.. బాదం మితంగా తీసుకుంటేనే మంచిది.

అలెర్జీలు ఇబ్బంది పెడతాయ్.. బాదం గింజలను మితంగా తినడం వల్ల మీకు ఎలాంటి హాని ఉండదు. కానీ వీటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఎలర్జీ కారణంగా దద్దుర్లు, చర్మ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. కాబట్టి, మీరు బాదం గింజలను తీసుకున్న తర్వాత అలెర్జీలను గుర్తిస్తే డాక్టర్‌ను కలవడం మేలు.

వ్యర్థాలు పేరుకుంటాయి.. బాదం పప్పులు అతిగా తింటే.. మీ శరీరంలో విష పదార్థాలు పేరుకునే ప్రమాదం ఉంది. ఈ నట్స్‌లో హైడ్రోసియానిక్ యాసిడ్ ఉంటుంది. ఇది అతిగా తీసుకుంటే.. శ్వాస సమస్య, నరాల విచ్ఛిన్నం, చికాకు వంటి సమస్యలు ఎదురవుతాయి. గర్భిణులకు మరింత హానిచేస్తుంది.

# ఈ సమస్యలు ఉన్న వ్యక్తులు.. కాఫీ తాగొద్దు..!



కప్పు కాఫీ తాగనిదే చాలామందికి రోజు స్టార్ట్ కాదు. పని ఒత్తిడి తగ్గించుకోవడానికి..బద్ధకాన్ని వదిలించుకోవడానికి..తలనొప్పి నుంచి ఉపశమనం పొందడానికి.. రియాక్టివేట్ అవ్వడానికి కాఫీ తాగుతుంటారు. కాఫీ మితంగా తీసుకుంటే.. టైప్ 2 డయాబెటిస్ ముప్పు తగ్గుతుందని, డిప్రెషన్, ఒత్తిడి కంట్రోల్ చేయడానికి సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. అంతేకాదు బరువు తగ్గడానికి తోడ్పడుతుందని అంటున్నారు. అయితే, కాఫీ ప్రతి ఒక్కరూ తాగకూడదని నిపుణులు అంటున్నారు.

నిద్రలేమితో బాధపడే వ్యక్తులు.. నిద్రలేమి సమస్యతో బాధపడే వ్యక్తులు.. కాఫీని పూర్తిగా దూరం పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. కాఫీలో అధికంగా ఉండే కెఫిన్ మీ నిద్ర చక్రానికి భంగం కలిగిస్తుంది. కెఫిన్ మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతుంది, తక్కువ నిద్రపోయినా మీరు సంతృప్తిగా ఫీల్ అవుతుంటారు. ఇది మీరు పొందే లోతైన, స్లో-వేవ్ స్లీప్ మొత్తాన్ని కూడా తగ్గిస్తుంది, ఇది మరుసటి రోజు రిఫ్రెష్‌గా ఉండటానికి కీలకమైన దశ. మన మేల్కొనే సమయంలో మెదడులో ఉత్పత్తి అయ్యే నిద్రను ప్రోత్సహించే రసాయనమైన అడెనోసిన్ గ్రాహకాలను నిరోధించి.. కెఫిన్ మెదడును ప్రభావితం చేస్తుంది. నిద్రలేమి సమస్యతో బాధపడేవారు.. కాఫీ తాగితే, వారి సమస్య తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

జీవక్రియ తక్కువగా ఉన్నవారు.. జీవక్రియ తక్కువగా ఉండే వ్యక్తులు కాఫీకి దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతగా మానలేకపోతే.. ఉదయం పూట ఒక కప్పు మాత్రమే తాగాలని సూచిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కెఫిన్ డ్రింక్స్ కొన్ని విటమిన్లు, ఖనిజాల శోషణను నిరోధిస్తాయి, ఇది దీర్ఘకాలంలో ఉబ్బరం, వాపుకు దారితీస్తుంది. జీవక్రియ తక్కువగా ఉండే వ్యక్తులు కెఫిన్‌ను సరిగ్గా ప్రాసెస్ చేయలేరని నిపుణులు అంటున్నారు. దీంతో ఆందోళన, చికాకు వంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు.



ఆందోళనతో బాధపడే వ్యక్తులు.. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కెఫిన్ కొన్నిసార్లు భయాందోళన, వేగవంతమైన హృదయ స్పందన వంటి ఆందోళన లక్షణాలను ప్రభావితం చేస్తుంది. మీరు ఆందోళనతో బాధపడుతుంటే.. కాఫీకి దూరంగా ఉండండి. కెఫిన్ తలనొప్పి, అలసట, చికాకు, నిరాశకు కారణమవుతుంది. జీర్ణక్రియ సమస్యలున్న వారు కాఫీకి దూరంగా ఉంటే మంచిది. మరీ తప్పదనుకుంటే రోజుకు ఒక కప్పు మాత్రమే తీసుకోవాలి.

గర్భం ధరించిన మహిళలు... పాలిచ్చే తల్లులు కాఫీ తాగకపోవడమే మేలని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ తాగాలనుకుంటే మాత్రం డాక్టర్ సలహాలు తీసుకోవాలంటున్నారు. ఎసిడిటీ సమస్యలు ఉన్నవారు కూడా కాఫీని దూరం పెట్టడం మేలు. ఒకవేళ కాఫీని కచ్చితంగా రుచి చూడాలనుకుంటే మాత్రం భోజనం చేసిన తర్వాత తాగడం మంచిది.

# పడుకున్న వెంటనే నిద్రపట్టాలంటే

కొందరికి పడుకోగానే నిద్రపడుతుంది. మరికొంతమందికి ఏం చేసినా నిద్రపట్టదు. దీనికి చాలా కారణాలే ఉన్నాయి. టెన్షన్స్, ఒత్తిడి, ఆలోచనలు, హెల్త్ ప్రాబ్లమ్స్ ఇలాంటి చాలా కారణాలే ఉన్నాయి. వీటన్నింటి దూరం చేసి హ్యాపీగా నిద్రపోవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి కారణంగా చక్కగా నిద్రపోతారు. అవేంటో తెలుసుకోండి. యోగా చేయడం వల్ల కూడా శరీరం, మనస్సు రెండూ హెల్దీగా మారతాయి. యోగాసనాలు చేస్తే ఒత్తిడి దూరమై చక్కగా నిద్రపడుతుంది. ఈ ఆసనాలు వేస్తే మానసిక ప్రశాంతత పెరిగి నిద్ర బాగా పడుతుంది. ఇందులో ఎక్కువగా శవాసన, సేతు బంధాసనాలు ఉన్నాయి. మనం పడుకునే గది కూడా ప్రశాంతంగా ఉండేలా చూసుకోండి. పడుకునే రూమ్ వెలుతురు తక్కువగా ఉండాలి. దిండ్లు, బెడ్‌షీట్స్ క్లీన్ అండ్ నీట్‌గా ఉంటే హ్యాపీగా నిద్రపోతారు.

చమోమిలే టీ.. రాత్రి పడుకునే ముందు ఓ హెర్బల్ టీ తాగితే చక్కగా నిద్రపడుతుంది. కానీ, కొన్ని హెర్బల్ టీలు తీసుకుంటే చక్కగా నిద్ర వస్తుంది. అందులో భాగంగా చమోమిలే టీ తాగితే నిద్ర సామర్థ్యం మెరుగుపడుతుంది. ఇది నిద్రలేమికి చెక్ పెడుతుంది. మంచి సంగీతతం కూడా నిద్రని మెరుగ్గా మారుస్తుందని మీకు తెలుసా.. మంచి మైల్డ్ మ్యూజిక్ వింటుంటే హ్యాపీగా నిద్రపోతారు. అయితే పడుకోవడానికి రెండు గంటల ముందు వింటే మనసు ప్రశాంతంగా మారుతుంది. స్లీప్ మాస్క్ కారణంగా కూడా చక్కగా నిద్రపోతారు. పడుకోవడానికి గంట ముందుగానే టీవీలు, ఫోన్స్ దూరం పెట్టి స్లీప్ మాస్క్ వేసుకోండి. దీని వల్ల మీ కళ్ళు ఆటోమేటిగ్గా నిద్రకి రెడీ అయిపోయినట్లుగా ఉంటాయి. కాబట్టి, హ్యాపీగా నిద్రపోతారు. ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అయిపోతే త్వరగా పడుకుంటారని మర్చిపోవద్దు.









# ఈ ఆయిల్ రాస్తే 40లోనూ అందంగా..













స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. ఏ వయసులో అయినా అందంగా కనిపించాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో 40 ఏళ్ళొచ్చాక స్కిన్ మెరవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

కొన్ని నేచురల్ ప్రోడక్ట్స్ మిమ్మల్ని యవ్వనంగా, కాంతివంతంగా చేస్తుంది. అలాంటి కొన్ని ప్రోడక్ట్స్ గురించి తెలుసుకుని వాటిని ఫాలో అయితే చర్మాన్ని మెరిపించుకోవచ్చు. అలాంటి కొన్నింటి గురించి తెలుసుకుందాం.

ఇంటిలోనే చిన్నారులకు అవసరమైన ఆహారం తయారుచేసుకోవడం ఎలా??

ఐక్రీమ్.. ఐ క్రీమ్ అప్లై చేయడం వల్ల మీ ముఖంలో అత్యంత సున్నితమైన చర్మం. కాబట్టి, వాటిని కూడా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దానికోసం ఐక్రీమ్ వాడడం చాలా మంచిది. దీని వల్ల కంటి చుట్టూ ఉన్న చర్మం ఈవెన్‌గా కనిపిస్తుంది.

నైట్ క్రీమ్.. ఇక నైట్ టైమ్ గ్రేప్ సీడ్ ఆయిల్ ఉన్న క్రీమ్స్, మాయిశ్చరైజర్స్ వాడడం మంచిది. దీని వల్ల స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటుంది. అందంగా కనిపిస్తుంది. కాబట్టి కచ్చితంగా క్రీమ్ వాడేలా చూసుకోండి.

ఎక్స్‌ఫోలియేషన్.. గ్లైకోలిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ సరిగ్గా పనిచేస్తుంది. ముడతలని తగ్గించి స్కిన్ మెరిసేలా చేస్తుంది. వారానికి 2 సార్ల కంటే ఎక్కువగా వాడొద్దు.

టోనింగ్.. సహజమైన రెటినోల్ ఉన్న టోనర్‌తో క్లీన్ చేయండి. దీని వల్ల చర్మం కాంతివంతంగా, బిగుతుగా మారుతుంది. కాబట్టి, దీనిని కూడా వాడొచ్చు. ఇందులో నేచురల్‌గా ఉన్నవాటిని ఎంచుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయని గుర్తుపెట్టుకోండి.

మాయిశ్చరైజర్.. పగటిపూట ఎస్పీఎఫ్ ఉన్న మాయిశ్చరైజర్ రాయండి. యూవీఏ, యూవీబి ఉన్న మాయిశ్చరైజర్ చర్మాన్ని ఎండ నుంచి వచ్చే హానికరమైన ప్రభావాల నుండి కాపాడుతుంది.

క్లెన్సర్.. క్లెన్సర్‌లలో హైలురోనిక్ యాసిడ్ ఉన్న ప్రోడక్ట్ వాడొచ్చు. దీని వల్ల చర్మం హైడ్రేట్ అవుతుంది. దీని వల్ల చర్మంపై గీతలు, ముడతలు తగ్గుతాయి. చర్మాన్ని మెరుగ్గా చేస్తుంది.

విటమిన్ ఈ ఆయిల్.. విటమిన్ ఈ ఆయిల్ కూడా స్కిన్ టోన్‌కి మేలు చేస్తుంది. దీని వల్ల చర్మ క్యాన్సర్‌కి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. కాబట్టి, దీనిని కూడా రెగ్యులర్‌గా అప్లై చేయాలి.

# పెళ్ళి చేసుకోకపోవడమే మంచిది..







ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ, రిలేషన్ షిప్ అనే ఫీలింగ్స్‌ని ఎంజాయ్ చేయాలనుకుంటారు. అయితే, కొంతమంది వీటిలోకి అడుగుపెట్టాలంటే భయపడుతుంటారు. దీనికి కొన్ని కారణాలు ఉన్నాయి. వాటి నుంచి ఎలా బయటపడాలో తెలుసుకోండి.

ఎవరు ఎవరితోనైనా ప్రేమలో పడొచ్చు. వారితో లైఫ్ స్టార్ట్ చేయొచ్చు. అయితే, రిలేషన్‌షిప్ స్టార్ట్ చేసే ముందు మీరు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలి. అప్పుడే అది హ్యాపీగా ఉంటుంది. కానీ, కొంతమందికి కొన్ని భయాలుంటాయి. దీనికి చాలానే కారణాలు ఉంటాయి. అలాంటి సమస్యలు ఏంటి. వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోండి.

ప్రశాంతంగా లేనప్పుడు.. ఏ పని చేసేప్పుడైనా మనం, మన మనస్సు ప్రశాంతంగా ఉండాలి. అప్పుడే ఆ రిలేషన్ బావుంటుంది. ఎంజాయ్ చేస్తారు. అలా లేనప్పుడు ఆ రిలేషన్ స్టార్ట్ చేసినా ఎంజాయ్ చేయలేరు. కాబట్టి, ఏ ఆలోచనలతోనో మీరు రిలేషన్‌షిప్ మొదలుపెట్టడానికి భయపడతారు. కాబట్టి, మీరు ఎప్పుడైతే మానసికంగా, శారీరకంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే రిలేషన్‌ని మొదలు పెట్టడం మంచిది.

కనెక్ట్.. ప్రేమైనా, పెళ్ళైనా సరే కాబోయే పార్టనర్‌తో కనెక్ట్ అయినప్పుడే సక్సెస్ అవుతుంది. కాబట్టి, మీకు ఇష్టం లేకపోయినా ఆ రిలేషన్‌లోకి వెళ్ళే బదులు సోలోగా ఉండడమే సో బెటర్ అనుకుంటారు. అలాంటప్పుడు, ముందుగా మాట్లాడండి. ఒకరికొకరు అర్థం చేసుకునే ప్రయత్నం చేసి తర్వాత రిలేషన్‌షిప్ మొదలుపెట్టండి.

అందరినీ చూసి..మన చుట్టూ ఉన్నవారు పెళ్ళి, ప్రేమలతో బిజీగా ఉన్నారు. మనం కూడా మనం కూడా మొదలెట్టాల్సిందేనని రిలేషన్ షిప్ స్టార్ట్ చేయొద్దు. ఇలాంటి కారణాలతో రిలేషన్ షిప్ స్టార్ట్ చేస్తే మీరు, మీతో పాటు మీ పార్టనర్ కూడా హ్యాపీగా ఉండలేరు. త్వరగానే బోర్‌గా ఫీల్ అయితే.. కొందరికీ ఏ పనులపైనా అయినా కూడా త్వరగా బోర్ అనే ఫీలింగ్ వస్తుంది. దీని వల్ల మీకు మీ రిలేషన్‌షిప్ కూడా బోర్ అనే ఫీలింగ్ వస్తుంది. కాబట్టి, అలా చేయకుండా కమిట్‌మెంట్‌గా ఉంటేనే ముందుకెళ్ళడం మంచిది.

స్వేచ్ఛగా ఉండాలనుకుంటే.. కొంతమందికి కమిటెడ్‌గా ఉండడం అస్సలు నచ్చదు. తమని వేరేవారు క్వశ్చన్ వేయకూడదు ఎలాంటి రిస్ట్రిక్షన్స్ ఉంచొద్దు. ఇలాంటప్పుడు మీరు అలాంటి రిలేషన్‌షిప్‌లోకి వెళ్ళకుండా ఉండడమే మంచిది. ఎందుకంటే సమస్యలు ఉంటాయి. కొన్ని బాధ్యతలు ఉంటాయి. వీటన్నింటిని మీరు హ్యాండిల్ చేయడం ఇబ్బందిగా ఫీల్ అవుతారు. కొంత మందికి ఎక్స్ తాలుకూ జ్ఞాపకాలు, ఆ ఆలోచ నలు ఉంటే అప్పుడే కొత్త బంధంలోకి వెళ్ళకపోవడం మంచిది. దీంతో మీరు మానసికంగా కనెక్ట్ కాలేకపోవచ్చు. కాబట్టి, వీటికి దూరంగా ఉండడం మంచిది.

# భోజనం తర్వాత ఆసనాలు











ఈ రోజుల్లో జీర్ణ సమస్యల కారణంగా చాలామంది ఇబ్బంది పడుతున్నారు. భోజనం తర్వాత కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఉద్యోగాల్లో ఒత్తిడి పెరగడం, చెడు ఆహార అలవాట్లు, లైఫ్‌స్టైల్ మార్పులు, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల చాలామంది జీర్ణ సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. చిన్నవయస్సులో ఉన్నవారు కూడా.. తిన్న ఆహారం సరిగ్గా అరిగించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అజీర్తీ, కడుపు ఉబ్బరం, గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. జీర్ణవ్యవస్థను గాడిలో పెట్టుకోవడానికి, జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి.. కొన్ని యోగాసనాలు సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. భోజనం చేసిన తర్వాత.. కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే జీర్ణక్రియ సక్రమంగా జరగడమేకాదు, బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూసేయండి.

వజ్రాసనం.. తిన్న ఆహారం సరిగా జీర్ణంకాక కడుపుబ్బరం, తేన్పులతో బాధపడుతున్నారా? అయితే వజ్రాసనం వేయటం సాధన చేయండి. ఇది మలద్వారం, జననాంగాలకు మధ్య ఉండే వజ్రనాడిని ప్రభావితం చేస్తుంది. వజ్రాసనం వేయడానికి ముందుగా రెండు కాళ్లను తిన్నగా చాచి కూర్చోవాలి. ఒకదాని తర్వాత మరో కాలును మోకాళ్ల దగ్గర వంచుతూ వెనక్కి తీసుకురావాలి. పాదాలను పిరుదుల కిందికి తీసుకురావాలి. మడమలు ఎడంగా ఉంచుతూ.. బొటనవేళ్లు తాకేలా చూసుకోవాలి. అరచేతులను మోకాళ్ల మీద ఆనించి ఉంచాలి. శరీర బరువు పిరుదుల మీద సమానంగా పడేలా చూసుకోవాలి.

తల, వెన్నెముక నిటారుగా ఉంచాలి. కళ్లు మూసుకొని నిదానంగా శ్వాసను తీసుకోవాలి. కొద్దిసేపు అలాగే ఉండి తిరిగి మామూలు స్థితికి చేరుకోవాలి. వజ్రాసనం వేసేటప్పుడు ధ్యాసను శ్వాస మీద కేంద్రీకరించాలి.

ఊర్ధ్వ ప్రసారిత పదాసనం.. ఈ రివర్స్ భంగిమ.. మీ జీర్ణవ్యవస్థను శాంతపరచడానికి అద్భుతమైన మార్గం. రక్త ప్రవాహాన్ని రివర్స్ చేయడం ద్వారా.. మీ పేగుల నుంచి వ్యర్థాలు, వాయువులు తరలించడానికి గురుత్వాకర్షణ సహాయపడుతుంది. ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపు ఉబ్బరం వంటి జీర్ణక్రియ సమస్యలు తగ్గుతాయి. ఊర్ధ్వ ప్రసారిత పదాసనం వేయడానికి.. మీరు గోడకు దగ్గరగా నేల మీద వెలకిలా పడుకోండి. ఆ తర్వాత గోడకు కాళ్లను ఆనించి ఉంచండి. మీ చేతులను చాపి విశ్రాంతి తీసుకోండి. సాధారణంగా శ్వాస తీసుకుంటూ.. 5 నుంచి 10 నిమిషాల వరకు ఈ ఆసనంలో ఉండండి.?

సుప్త బద్ధకోణాసనం.. ఈ సున్నితమైన భంగిమ ఉదర అవయవాలను ప్రేరేపిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ఇది పొత్తికడుపు, పొత్తికడుపులో ఉద్రిక్తతను కూడా విడుదల చేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా వెలకిలా పడుకుని.. మీ అరికాళ్లను దగ్గరకు తీసుకురండి. మీ మోకాళ్లను బయటకు విస్తరించండి. చేతులను పొట్టపై ఉంచి. 5 నుంచి 10 నిమిషాల పాటు ఈ స్థితిలో ఉండిండి.

గోముఖాసనం... ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఈ ఆసనం.. పొత్తికడుపు కండరాలను విస్తరించి, వాటి పనితీరును మెరుగుపరుస్తుంది, కడుపులో అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. ఈ ఆసనం వేయడానికి.. ముందుగా కాళ్లను నేలకి సమాంతరంగా చాచి కూర్చోవాలి. తర్వాత కుడి మడమను ఎడమ కాలి తుంటిభాగం తగిలేలా, ఎడమ మడమను కుడికాలి తుంటిభాగానికి దగ్గరగా తీసుకురావాలి.

రెండు మోకాళ్లు ఒకదానిపై ఒకటి వచ్చేలా చూసుకోవాలి. ఒత్తిడి లేకుండా కాళ్లను సర్దుబాటు చేసుకుంటూ వెన్నెముక నిటారుగా ఉంచాలి. శ్వాస మామూలుగా తీసుకుంటూ.. రెండు చేతులను వీపు వెనక్కి పెట్టి రెండు చేతుల వేళ్లనూ లాక్ చేయాలి.

తల, వెన్నెముక నిదానంగా ఉండేటట్లు సరిచేసుకోవాలి. ఈ ఆసనంలో నిమిషం పాటు ఉండాలి.






## మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో: రష్మిక

మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో తెలుసుకోవాలని ఉందని నటి రష్మిక ఆసక్తిని వ్యక్తం చేసింది.

రష్మిక కథానాయికగా రూపొందిన తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. దీక్షిత్‌శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రష్మిక సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రస్తుతం పాన్ ఇండియా ఫిల్మ్ చేస్తున్నా. నేరుగా తమిళ మూవీ చేయడానికి కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చాలా వరకూ చర్చల దశలోనే ఉన్నాయి. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నా. నాకంటూ కొంతమంది బెస్టీస్ ఉన్నారు. పబ్లిక్‌లో వాళ్ల పేరు చెబితే నన్ను చంపేస్తారని అంటూ సరదాగా కామెంట్ చేశారు. మహేశ్‌బాబులో మీకు నచ్చేది ఏదని అడిగితే.. సర్‌కి ఎప్పటికీ వయసు అయిపోవడం లేదు. పైగా నానాటికీ వయసు తగ్గుతోంది.




## శివలో మోహన్‌బాబును రిజెక్ట్ చేసిన వర్మ

తెలుగు సినిమా చరిత్రను రాయాల్సి వస్తే, 'శివ'కు ముందు తర్వాత అంటూ పేర్కొంటారు సినీ విశ్లేషకులు. కేవలం తెలుగు మూవీపైనే కాదు, భారతీయ సినిమాలో ఒక ట్రెండ్‌ను సృష్టించింది. రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో నాగార్జున కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం కల్ట్ మూవీగా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అత్యాధునిక హంగులతో, 4కె విజువల్స్‌తో నవంబరు 14న ఈ మూవీ మరోసారి ప్రేక్షకులకు ముందుకు రానున్న సందర్భంగా ఈ ఆసక్తికర విషయాలు మీకోసం..

'శివ' సినిమాలో నటించిన నాగార్జున, రఘువరన్, అమల ఇలా ఓ నలుగురైదుగురు మినహాయిస్తే, అందరూ కొత్తవారు. ఇందులోని ఓ పాత్ర కోసం విలక్షణ నటుడు మోహన్‌బాబు పేరును చిత్ర బృందం పరిశీలించింది. అటు దర్శకత్వశాఖతో పాటు, ఇతర టెక్నీషియన్స్ కూడా అప్పుడే ఇండస్ట్రీకి వచ్చారు. ఈ సినిమా కథా చర్చలు జరుగుతుండగా, రఘువరన్ దగ్గర రౌడీగా పనిచేసే గణేశ్ పాత్రకు ఎవరిని తీసుకోవాలా?అని చర్చిస్తుండగా, నిర్మాత అక్కినేని వెంకట్ మోహన్‌బాబు పేరును సూచించారు.

## మనశంకర వరప్రసాద్ బిజీ

సంక్రాంతి బరిలో 'మన శంకరవరప్రసాద్‌గారు'గా సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఈ మూవీ షూటింగ్ శరవవేగంగా సాగుతోంది. ఇప్పటికే చాలా పార్ట్ పూర్తయ్యింది. పాటలు కూడా మంచి రెస్పాన్స్ క్రియేట్ చేస్తున్నాయి. ఆయన టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ సినిమాని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఆదివారం నుంచి హైదరాబాద్‌లో ÷-లక్రైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్రారంభించుకుంది. చిరుతో పాటు ÷టైర్స్ బృందంపై తెరకెక్కిస్తున్న ఈ భారీ పోరాట ఘట్టానికి యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ ÷-లక్రైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందిస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఈ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాలో హీరో వెంకటేశ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు.



## చిరంజీవి ఎనర్జీ వీర లెవల్



మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ జగపతిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్ము రా' టాక్ షోలో మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీ ప్రసాద్ సందడి చేశారు. జగపతి బాబు అడిగిన పలు ప్రశ్నలకు డీఎస్పీ ఆసక్తికర సమాధానాలు చెప్పారు. అలాగే 'అత్తారింటికి దారేది' సినిమాలో 'నిన్ను చూడగానే చిట్టి గుండె' సాంగ్‌ను సరదాగా రోడ్డు మీద నడిచేటప్పుడు రాసినట్లు ఆయన చెప్పారు. తన ఎనర్జీని మ్యాచ్ చేసే హీరో చిరంజీవి అని చెప్పారు. ఆయన ఎనర్జీ మరో లెవల్ అనీ, దాన్ని వర్ణించలేమని అన్నారు దేవి. తన పాటల్లో ఖడ్గంలోని 'నువ్వు నువ్వు' సాంగ్ ఎంతో ఫేమస్ అని, ప్రేమను వ్యక్తపరచడానికి ఆ పాటనే ఎక్కువగా ఉపయోగించు కుంటారని దేవి చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ కావాని కలలు కన్నప్పటి నుంచి నా పాటకు చిరంజీవి డ్యాన్స్ ఎప్పుడు వేస్తారా అని ఎదురుచూశాను. ఇప్పటికీ చిరంజీవి నా పాటకు డ్యాన్స్ వేస్తే ఆశ్చర్యపోయి చూస్తుంటానన్నాడు. పెళ్లి చేసుకుంటావా? అనే ఆప్షన్ పక్కన ఏది పెట్టినా ఆ ఆప్షన్నే అంగీకరిస్తాను. అందుకే మీ ప్రశ్నకు సమాధానం ముందు హీరో అవుతాను. చాలా స్క్రిప్ట్‌లు వస్తున్నాయి. ఏదైనా కథ నాకు నచ్చితే దానికి ఓకే చెబుతాను. మనం ఏదైనా బలంగా కోరుకుంటే అది నెరవేరుతుందని నేను నమ్ముతా. నాకు ఇళయరాజా దేవుడితో సమానం. ఒక్కసారైనా ఆయన్ని చూడాలి అనుకునేవాడిని. అలాంటిది గతేడాది ఆయన నా స్టూడియోకు వచ్చారు. ఆరోజును ఎప్పటికీ ల మర్చిపోలేను. ఆర్య సినిమాలో 'అ అంటే అమలాపురం..' అంతకుముందువంగతోట మలుపు కాడా..' అనే పాట కంపోజ్ చేశాను. ఆ సాంగ్ విని సుకుమార్ అలాంటి పాటే కావాలన్నారు.

### నటుడు పరేశ్ రావెల్ వెల్లడి

## అవార్డుల కన్నా ప్రశంసలే మిన్న

నటీనటులకు అవార్డుల కంటే దర్శకనిర్మాతల ప్రశంసలు గొప్పవని నటుడు పరేశ్ రావల్ చెప్పారు. సినీ పురస్కారాల విషయంలో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇవే పద్ధతులు ఉన్నాయన్నారు.నాకు అవార్డుల గురించి అంతగా తెలియదు. కానీ, నేషనల్ అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉంటుంది. ఇతర పురస్కారాలతో పోలిస్తే జాతీయ పురస్కారాల విషయంలో లాబీయింగ్ ప్రయత్నాలు ఎక్కువగా ఉంటాయి. ఆస్కార్ అవార్డుల్లోనూ దీనికి ఆస్కారం ఉంది. చిత్రబృందం నెట్‌వర్క్, కొన్ని పార్టీల ద్వారా ప్రయత్నాలు జరుగుతాయి. చిత్రనిర్మాతలు జ్యూరీ సభ్యులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తారు. 'ఇది ఫలనా దర్శకుడి సినిమా' అని ఒక్కోసారి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంటారు' అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకు అవార్డుల కంటే 'నటన బాగుందని' ప్రశంసలు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. బిరుదులు, ట్రోఫీల కంటే దర్శకనిర్మాతల ప్రశంసలే ఎక్కువ విలువైనవని తెలిపారు. ఇక 'వో ఛోకరీ', 'సర్' సినిమాల్లో ఉత్తమ నటనకు గాను పరేశ్ 1994లో ఉత్తమ సహాయనటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు.



## నానికి తల్లిగా సోనాలి కులకర్ణి

సోనాలి కులకర్ణికి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. మరాఠీ, హిందీ, గుజరాతీ, తమిళ, ఇంగ్లీష్ చిత్రాలలో నటించిన సోనాలీ కులకర్ణి ఏ పాత్ర చేసినా అందులోకి పరకాయ ప్రవేశం చేస్తుంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' మూవీలో సోనాలి కులకర్ణి కీలక పాత్రను పోషిస్తోంది. నవంబర్ 3 సోనాలి కులకర్ణి పుట్టిన రోజు. ఈ సందర్భంగా 'ది ప్యారడైజ్' మేకర్స్ ఆమెకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సినిమా నుండి వచ్చిన 'రా స్టేట్ మెంట్' గ్లింప్స్ కు సోనాలి కులకర్ణి ఇచ్చిన వాయిస్ నూ ఎవ్వరూ అంత తేలికగా మర్చిపోరు. ఓ పెక్యులర్ మాడ్యుల్ లో సోనాలి కులకర్ణి 'రా' గా చెప్పిన డైలాగ్స్ డైనమేట్ మాదిరి పేలాయి. ఆ గ్లింప్స్ లోని వాయిస్ ను వింటే... నాని తల్లి పాత్రను సోనాలి కులకర్ణి చేస్తోందనే విషయం బోధపడుతుంది. ఇందులో ఆమె పాత్ర కూడా అద్భుతంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. చాలామంది సోనాలి కులకర్ణి నటిస్తున్న తొలి తెలుగు సినిమా 'ది ప్యారడైజ్' అనుకుంటారు కానీ ఆమె చాలా కాలం క్రితమే తెలుగులో మోహన్ కోడా స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'ఎల్లమ్మ' అనే చిత్రంలో నటించింది. ఆ సినిమాలో నాజర్, రేవతి కీలక పాత్రలు పోషించారు.ఇక 'ది ప్యారడైజ్' విషయానికి వస్తే... ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తున్న ఈ మూవీలో మరో కీలక పాత్రను విలక్షణ నటుడు మోహన్ బాబు చేస్తున్నాడు. అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ సినిమా వచ్చే యేడాది మార్చి 26న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది.




Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,